REGDN. NO. M. 3152

11-9-53 శుక్రవారం

ESTD: 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

సంపుటి 25	మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి	సంచిక 37

ఆంధ్రమంత్రివర్గ నిర్మాణం

—ఓబులరెడ్డిగారి ప్రకటన

బాల్యావస్థమైన ఆంధ్రప్రభుత్వానికి సారథ్యం వహించుటకు గొప్పశక్తి సామర్థ్యాలున్న వ్యక్తిసేవలు చాలా అవసరమైయున్నవి. వ్యక్తిగత విషయాలన్ని త్రోసి రాజధాని ఆంధ్రప్రజల శ్రేయస్సుకై కృషిచేయవలసియున్నది.

వృద్ధాప్యంలోకూడా ఎక్కువ అనుభవం, త్యాగశీలత, శక్తివంతులుగావుండి ఆంధ్ర ప్రజల గౌరవ మన్ననలను పొందిన వ్యక్తి ఒక్క ప్రకాశంగారే. ఆంధ్ర మంత్రివర్గంలో ప్రకాశం, రంగాగారు, సంజీవరెడ్డిగారువుండి సుస్థిర ప్రభుత్వం ఏర్పరచాలన్న శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి ప్రకటనతో ఏకీభవిస్తున్నాను. అందుల శ్రేయస్సుదృష్ట్యాశ్రీ కళా వెంకటరావు, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారలుగూడా రాష్ట్రపాలనలో పాల్గొనడం అవసరం. ఇది సాధ్యంకానిచో ప్రెసిడెంటుపాలనే వుత్తమం.

ఆంధ్రదేశానికి మంచిరోజులు సమీపించినట్లే!

తిరుగా కాంగ్రెస్‌లోచేరి సహకరించుటకు ప్రకాశంపంతులుగారి నిర్ణయం

ఆంధ్రరాజకీయాకాశం యీనాడున్నంత అంధకారంగా మున్నెన్నడూలేదు. నలభై సంవత్సరాల నిరంతర ఆందోళన, పొట్టి శ్రీరాములుగారి ఆత్మత్యాగంతో రాష్ట్రం అవతరిస్తున్నదని సగర్వంగా ప్రకటించుకునే మనం, రాష్ట్రానిర్మాణంలో విలంబన జరిగిందని ప్రభుత్వాలను, తమనాయకులను దూషించిన మనం

> ఆంధ్ర రాజకీయాలు
>
> ★
>
> [మా రాజకీయపరిశీలకుడు]

రాష్ట్రం ఏర్పడబోతున్న యీ చివరిక్షణంలోకూడా, పార్టీవిభేదాలను, కక్షకట్టలను, వ్యక్తిగత పట్టింపులను వదలుకోని, వస్తున్న రాష్ట్రాధికారాన్ని ఐక్యతతో స్వీకరించేస్థితిలో లేకపోవడం సిగ్గుచేటైనవిషయం.

ఇంతకుముందు ఎట్లావున్నా ఒకసమష్టి కార్యక్రమాని నిర్ణయించవలసివచ్చినపుడు, అందులోనూడా చరిత్రాత్మకమైన స్వరాష్ట్రావతరణ శుభసమయం సమీపించినపుడు, వ్యక్తిగతంగా పట్టమైనా త్యాగంచేసి, రాష్ట్రాన్ని సమర్థనీయంగా, ఆదర్శప్రాయంగా, అభ్యుదయపథంలో నడపగల ధీరులు ఆంధ్రులకు లేకపోవడం ఆశ్చర్యకరం. ఆంధ్రులు కేవలం సంకుచితంగా వ్యవహరిస్తూ, ఐక్యతను ప్రదర్శించలేక, లోకం దృష్టిలో అపఖ్యాతిపాలుగావడంతోపాటు స్వాతంత్ర్యపోరాటంలో, త్యాగాలకు సిద్ధమైన మనవాయకులు, యీనాడు సంకుచితంగా వ్యవహరిస్తున్నారంటే అది రాష్ట్రదౌర్భాగ్యం గాక, మరేమిగాదు.

కాంగ్రెస్ వైఖరి

ప్రకాశం - సంజీవరెడ్డిగారలు యీవార

కాలట్టి, కాంగ్రెసు మంత్రివర్గ నిర్మాణానికి పూనుకోవాలని, ఇక్కడవారి సహకారం తీసుకోవాలని అభిప్రాయపడుతున్నట్లు పత్రికలవల్ల తెలుస్తున్నది. కాని ఒక్క కాంగ్రెసు మంత్రివర్గమేర్పరచాలనే మాట యెక్కడా వినిపించడంలేదు. అయితే వీరి ధోరణినిబట్టి చూస్తే, ప్రకాశంగారుగాని - మరెవరైనాగాని కాంగ్రెసులో చేరడంగాని, లేక సహకార పత్యాన్ని స్వీకరించడంగాని జరిగితే, మంత్రివర్గానికి వారు నాయకత్వంవహించుటకు కాంగ్రెసు అగ్రనాయకులకు యెలాంటి అభ్యంతరమూ లేదని మనం వూహించుకోవచ్చు. దీనినిబట్టి ప్రకాశంగారు కాంగ్రెసుతో ఏదో ఒకవిధమైన సంబంధం యేర్పరచుకున్నపుడు, ముఖ్యమంత్రిత్వానికి కాంగ్రెసు ఆమోదముద్ర ఆయనకుండవచ్చు.



గావడంలేదా?

అసలు కాళహస్తి ఎన్నికముందున్న ధోరణికి, తర్వాత ధోరణికి సంజీవరెడ్డిగారిలో ఎంతో భేదం కనిపిస్తున్నది. కాళహస్తి ఎన్నిక ముందున్న పౌరుష్యత తర్వాత కనుపించడంలేదు. గెల్చినతర్వాత యింకా ఎంతో హుందాగా వ్యవహరించవలసిన సంజీవరెడ్డిగారు ఎన్నికకుముందు కనపరచిన నిరాలభావాన్ని గూడా కనుపరచడంలేదు.

ప్రకాశం, రంగాగారలిద్దరూ కాంగ్రెసును వదలగా, పరీక్షాసమయంలో కాంగ్రెస్‌కు నాయకత్వం వహించి, ఎన్నో బాధ్యతలను నిర్వర్తించి, యిప్పుడు అధికారాన్ని పరాయిపార్టీవారి చేతిలో పెట్టడం సంజీవరెడ్డిగారికి కష్టంగా వుండవచ్చు. కాని ఆయనే చెప్పినట్లు 'నూతన రాష్ట్ర క్షేమాభివృద్ధులకోసం వ్యక్తిగత లాభాలను కొంతవరకైనా త్యాగంచేయాలి' గదా!

లోక్‌పార్టీ సహకారంగూడా లభించవచ్చు

కాని ఇక్కడ ఆంధ్రకాంగ్రెస్ అధ్యక్షులు, శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుడైన సంజీవరెడ్డిగారి ధోరణిలో ఎంతోమార్పు కనిపిస్తుంది. మాటల సరళిలోగూడా ఎంతో తేడా గోచరిస్తుంది. కాంగ్రెస్‌పార్టీవాడుతప్ప మరెవ్వరూ ముఖ్యమంత్రి అగుటకు తాము అంగీకరించమని సంజీవరెడ్డిగారు స్పష్టంగా ప్రకటించారు. ఆయన యీప్రకటన చూచినతర్వాత ప్రకాశంగారినిగాని, మరెవ్వరినైనాగాని కాంగ్రెస్‌లోనికి రప్పించుటకు యీప్రకటన చేసివుంటాడని, కాంగ్రెస్‌లో చేరినతర్వాత ఎవరు ముఖ్యమంత్రిగా వరించబడ్డా సంజీవరెడ్డిగారికి ఆక్షేపణ వుండదని తలంచాము. కాని మద్రాసులో ఆయన పత్రికావిలేకరులతో చెప్పిన మాటలుచూస్తే మరొకరు ముఖ్యమంత్రిగావడం ఆయనకు యిష్టంలేనట్లు మనం తెలుసుకొన్నారు.

"ఏదో ఒక వుద్దేశం పెట్టుకొని ఎవరైనా ఏపార్టీలోనైనాచేరడం మంచిదిగాదు. ఆ విధంగా అయితే కాంగ్రెస్‌పార్టీలో చేరే ప్రతివారికి ఏదో ఒకటి యివ్వడం ఎవరికి సాధ్యంకాదు..."

పైమాటలనుబట్టి, కాంగ్రెస్‌లో చేరినా, మరొకరు ముఖ్యమంత్రి కావడం సంజీవరెడ్డిగారికి సుతరామూ అంగీకారంకాదని స్పష్టం

మెజారిటీపార్టీకి నాయకుడుగావున్న సంజీవరెడ్డిగారు ముగ్గురిని సమన్వయించకపోతేగాని సుస్థిర ప్రజాస్వామిక మంత్రివర్గానికి దోహదమివ్వలేకపోవుచున్నది.

ప్రజాసోషలిస్టు పార్టీ

ముఖ్యమంత్రిత్వం యిచ్చేట్లయితే ప్రకాశంగారు కాంగ్రెస్‌తో ఏదో ఒక సంబంధం ఏర్ప

● తరువాయి 6 పేజీలో

సంజీవరెడ్డిగారుగూడా యీ సమైక్యతకు దోహదమివ్వాలె

మొన్న ఢిల్లీకి వెళ్లి కాంగ్రెసు అగ్రనాయకులతో మంతనాలు సాగించివచ్చారు. ప్రజాస్వామ్య వర్గాలతో కూడిన మంత్రివర్గం యేర్పడాలని ఢిల్లీనాయకులు అంగీకరించారని తెలిసింది. వివరాలుమాత్రం తెలియలేదు. కాని కాంగ్రెసు అగ్రనాయకులు ఆంధ్రశాసనసభలో కాంగ్రెసు శాసనసభ్యులు అధిక సం

వూహించవచ్చు. ప్రకాశంగారు కాంగ్రెస్‌పార్టీలో చేరితే మీరు ఆయనను లీడర్‌గా అని ప్రశ్నించగా అసలు ఆయన కాంగ్రెస్ పార్టీలో కలుస్తారా లేదా అన్న ప్రశ్నే తనను ఎదుర్కొంటున్నదని, ఆతరువాతి మాటేమి చేసేది యిప్పుడు చెప్పలేనని అంటూ సంజీవరెడ్డిగారు యీతరింది అభిప్రాయాన్నికూడా

జమీన్‌రైతు

ఆంధ్రరాష్ట్రావతరణ ప్రత్యేకసంచిక

ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంలో ఎక్కువపేజీలతో, ప్రముఖుల వ్యాసాలతో, చిత్రాలతో, కార్టూన్లతో అక్టోబరు 1 వ తేది నాటికి వెలువడుతుంది.

★

ప్రకటనదార్లకు మంచిఅవకాశం

★

—: వివరాలకు :—

జమీన్‌రైతు - నెల్లూరు

చిన్నకథ

★ చిన్న చూపు ★

రచన
గ్రిద్దలూరు
గోపాలరావు

ఏదో ట్రింకుకాక ఆఫీసులో చేసేపని. కాసు ఎట్టిచేస్తున్నాని—తనకి బాగాతెలుసు. ఆ చాకిరికి తీరం బత్తెం మట్టదనిసూడా తెలుసు—తెలిసినూడా దేస్తున్నాడంటే — కష్టపడి పని చేస్తే ప్రమోషన్లు వస్తాయనిసూడా కాదు—కాని, అధికారిదగ్గర తిట్లు తప్పించుకోవడానికి—

ఆనా, ఆదివారం ఆఫీసు ఆవరణములోంచి ఆవలపడ్డాడు. కాని ఆఫీసు అర్జంటు కాగితాలు తలపంతా కూచిగోళ్లతో గిలికేస్తూనేవున్నాయి. చేతిలో బ్రీఫ్‌కేసుతో ఆఫీసుదగ్గర హోటల్లో దూరాడు. కప్పు కాఫీకి ఆర్డరిచ్చి ఆలోచనతో కోడ్డు వైపుచూస్తూ కూర్చున్నాడు. హోటలు గుమ్మాన్ని గోడిదగ్గర ఎక్కిల్లా కాచుకొనివున్న తిరుగ్నాణ్ణి—తన ఆఫీసు ఆర్జంటు కాగితాలకంటే ఎక్కువగా మెదడును తాకాయి—హోటల్లో తిని బిల్లే వర్తి ఒక్కర్ని చేయిరాచి ఆదుకుంటున్నాడు. ఎవ్వడడిగినా 'ఒక్క కాసి'—అడిగేవాడే. వీలిచ్చినాడు నోయంటే 'కాసీబాబూ'—అంటాడు. అంతకంటే ఎక్కువ అడగలేడు. అడిగినవాణ్ణి తానెప్పుడూ యింతవరకూ చూడలేదు. పిల్లలకులకి 'కాసి'—వీమో, అనుకున్నాడు—

అప్పుడు యిచ్చిన కప్పు కాఫీ క్రాగాడు. ఆ కాఫీ గొంతువ దడగానే తనకేదో పరిణామం చెందినట్టనిపించింది. కాఫీకి బేడపోను యిక తనదగ్గర బేడవుంది. హోటలు గుమ్మంలోకి వచ్చాడు, బేటిలో బేడ తోబీలో వేసుకుంటూ—

'బాబూ కాసి'—

'బాబూ!...బాబూ!...

కనిపుంది బేటులచాటున్నా దారిని పోగే కాడు. తాను అలాగే నిలబడిపోయాడు వారి ముఖాల్లోకిచూస్తూ—వారి ముఖాల్లో జీవంలేని కండ—వాళ్ళచేతుల్లో రక్తంలేని నాడులు—

'బాబూ కాసి!...'

'కాసి'—అంటే ఎందుకో తనకు అమితమైన కాధ కలుగుతూవుంది. వెధవ కిష్ట కాఫీసిర్లు, గుప్పెడుతో గుప్పెడు వుండవు—బేడడబ్బులు నిలదీసి వసూలుచేస్తారు. యీ కాసీతో ఏం లక్షితుకుకాడు పిల్లు—బేడ బోలుతోకేసి చెయ్యి ప్రైటుకు తీశాడు. ఏదో ధర్మము చేస్తున్నాడని—చాలా బేసు ఆ ఆకనిమిండుకు పాగాయి—ప్రేల్లు చెడి, ఆసుఅరాని ఎండిన చెట్టుకొమ్మ ల్లాంటి—ఆ చేతుల్లో — తనకెంతో వాడిదనము కనుపించింది. యీ వాడిదనము కత్తికొనలా వుండే వాడిదనముకాదు—కొర్కితము, కోపము, పరాకర్కిరుము, పొహపల్లోవుండే వాడిదనము సూడాకాదు—కిదనరంగమంలో బాలచంద్రుని ముక్కుకొనవున్న వాడిదనముసూడాకాదు—యిది ధైర్యవంతుడొక్క వాడిదనము. యీవాడిదనము హృదయంలో అందరికీ గుర్తుకోలేదు—

ఏ కొందరికో — సూటికి ఎంతమంది అంటే చెప్పలేము కాని, కోటికి ఒక్కరనిమాత్రం చెప్పకోవచ్చు ఆ చేతులమధ్యలో సందుచేసి కొనివచ్చి కోడ్డుమీద వదుస్తున్నాడు - ఆలోచనతో, 'కాసి' యాచనను, 'కాసి' ధర్మాన్ని విమర్శించిన కాసు ఆ కాసీసూడా దానంచేయకుండా వస్తున్నాడు.

ఆకాశంలో చిన్నచిన్న మబ్బులన్నిచేరి, కాటుకొండల్లాంటి కారుమబ్బుల్ని నిర్మిస్తున్నాయి - వర్షంగాలి చల్లగా వీస్తూవుంది. ఆకాసు వదుస్తూనేవున్నాడు. ఇప్పుడక్కన్ని ఆఫీసు కాగితాలు గోలపెట్టడంలేదు. దరిద్రం తనవరకు కరాళవ్రక్షంలో నమలి నమలి తుప్పున నడిరోడ్డులో ఉమ్మివేసిన మనుష్యులు మనుష్యుని కమ్మగా పెనవేసి - "ఫెర్ఫు"న కాకస్తున్నారు.

పాత్ర సమాపించాడు - రేకిదొంగా - "కోవుంటే మట్టికాదోయ్ - కోవుంటే మనుష్యులోయ్" అన్న పాట వినవస్తూవుంది. కోవుంటే మనుష్యులేవన్న సత్యప్రత్యం అందరికి తెల్సు. కాని, ఆకుపూసీయుని చెప్పినంతవరకు ఎవ్వరికీ తెలియదు అని చెప్పినంతర్వాత.ఆంటే యిప్పుడుసూడా ఆవశ్యం తెలుసుకోని మనుష్యుడు - మనుష్యులుగాదు - మట్టి కోవుంటే మనుష్యులని - రెండవకి చెప్పాడాని - మనకి! అంటే మనుష్యులకే. రెండుసుకు చెప్పాల్సొచ్చిందీ మనుష్యులను, మనుష్యుడు తింటూంద బట్టి, గానుగలాగా చెరకుగొడపాకాన్ని పిండి, పిప్పిదంటులా దుమ్ములో పాకేస్తూవుండబట్టి. సారంలేని పిప్పిదంటు ప్రబలకోకల నిస్సారం. 'బాబూ! బాబూ!.....ప్రక్కకు తిరిగి చూచాడు.

'ఒక్క కాసీ బాబూ!' - అలాగే ఆనిపోయాడు.

మునలితూపుంయము పోస్తూన్నాడు. అతని శరీరంలోని ఎముకలు తనను పాడుచేస్తున్నట్టుగా వున్నాయి. కర్లు కటాకంలో లొంగిమాస్తున్నాయి. పూ పెదు చుంపిపోలిక మొలకు అడ్డముగా వుంది - వృద్ధాప్యంవల్ల మనిషి వణకుతున్నాడు.

అతనికి తన కాతి జ్ఞప్తికివచ్చాడు. తనకాతే యిలాంటి స్థితిలో వుంటే కాను సహిస్తాడు! హృదయం మూరికివాసులా రోదపెట్టింది.

అతను అలాగే నిల్చానిమాస్తూ వుండటంచే, దేవ్రైజా యిప్పాడనే ఆశతో ఆ చేదోడు తన కష్టజీవికాన్ని యెంతో దీనంగా చెప్పకున్నాడు.

"నీ యిల్లెక్కడ?"

"మాకు ఇల్లులేదు బాబూ! ఆ చెట్టుక్రిందనే వుండటం!"

"వర్షంవస్తే!"

'అక్కడే - మరీ పెద్దవర్షంవస్తే మరికొంచం చెట్టుమొదట్లోకి పోతాం!'

'అసలు మనవ్వెంకులాగా పీనుగులపాలయ్యావ్!'

'మాకు తెలియదు. నేను చిన్నప్పటినుంచి యిలాగే వున్నాను. మా పెద్దవాళ్ళుకూడా యిలాగే వుండిపోయారేమో మాకు తెలియదు.

ఏమిాల్చితుకుపోలేకుండా అనుకున్నాడతను.

'మాకు ఊగతెల్సినప్పటినుంచి యీ ఒక్క పూటాసూడా కడుపునిండా అన్నంతిన్న పాపాన పోలేదుబాబూ! 'యీబ్రతుకు బ్రతకటం కంటే చావటంమేలు!' అన్న ఆలోచనసూడా మాకు యెప్పుడూ తట్టలేదు. అన్నమూలేకుండా యిలాగే ఎముకలపగూడా కరిగించుకోని చావాలని మామూలాన ప్రారంభించాయి కూడా చలిగాలి సూడ బైలుదేరింది. తనదగ్గరవున్న బేడతీసి అతని చేతిలోపెట్టి వడిచాడు. చిచ్చగాడు - ఆ బేడ వైపు ఆశ్చర్యంగా చూచాడు - వుంచుకోవన్నట్టుగా, అతను ఒకతూరి తిరిగిచూచి వడితిపోతున్నాడు.

కోట్లా సాయంకాలము ఆఫీసునుంచి యింటికి కాయ్యోటప్పుడు పావలా ఖర్చుపెట్టాడతను. రోజూ తాను ఒక్కొక్కతూరి ఎంతో దబ్బు ఖర్చుపెట్టాడు—కాని యీపావలాఖర్చు యిచ్చే పరితృప్తిఫలం— మిగతా, తాను ఎంతఖర్చు పెట్టినా రాదనిపించలేదు. రోజూ ఆఫీసునుండలగానే బేడతో కాఫీ తాగుతాడు. యీ కప్పు కాఫీ తినను ఒక్క నిమిషము తుర్రోపర్రుమంటూ పల్లకీమాద తీసుకపోతుంది. మిగతా బేడతో తన జీవితాన్ని పరిమళింపజేసేవాడు. తన కమలనం రోజూ మల్లిపూలా తీసుకపోయి — చీకటి పెలుగులు రాగానుమాతో లాసుకొచ్చే అనుబంధం పెంటుల్లో గుప్పి-ఆ ఇప్పు! ఇప్పు!— మళ్లి వాసన కుతుల్లో తిప్పుతూ తెతితో— కమలను వ్యాధయానికి హత్తుకొని — ఎక్కడో ఎన్నో వేల మైళ్ళదూరంలో జీవితాన్ని ఝుంకారం

పేమెంటు లేకులు

మా వద్ద ఎల్లప్పుడు దొరకును

మారడుగు పెంచలయ్యశెట్టి & బ్రదర్సు

పంతపేట — నెల్లూరు



పన్నెండుమంది మొగుళ్లు చాల లేదట పాపం!

పెట్టిపోతలమాట అటుంచి అమె వివాహాల గాథ అమెరికాలో ప్రాచుర్యంపొందేందుకి ఒక సాధనంగా వుంది.

ఆమెకు ముప్పయిలోమ్మిది సంవత్సరాల వయస్సు. యిప్పటికి పన్నెండుమంది మొగుళ్లుమారారు. 'పదమూడవపెళ్లికోసం యెదురుచూస్తున్నాను' అని అన్నదట ఆమాయకంగా! ఆ'నివపన్నెండుపెళ్లిళ్లలో పదిమంది భర్తలు దాంకారు. అంటే ఒక పాపి వదలిపెట్టివవారిని తిరుగా చేసుకున్న దన్నమాట!

ఈ పన్నెండు పెళ్లిళ్లసూడా చాల బొళ్యంగా, సంతృప్తికరంగా సంసారం వుండిపాయంటుంది.

భర్తలంటే ఆమెకు చాలగౌరవభావం. తనభర్తలు అందగాళ్లని, తనకు సంపూర్ణ సుఖాన్ని సంతృప్తికరంగా యిచ్చేవారని, తన్ను హృదయపూర్వకంగా ప్రేమించే వారని సగర్వంగా చెప్తుందామె!

'ఈనాటికిగూడా నాకు వారివద్దనుండి పెన్నుచినకానుకలు – క్రిస్‌మస్ అభినందనలు వస్తుంటాయి. నేను కోరితే తిరుగా నన్ను వివాహమాడడానికి వారిలో యెవరూ నిరాకరించరనుకుంటాను' అంటుంది. ఆమె!

ఆమెకు యింతమంది మొగుళ్ళు మారికా సంతానంమాత్రంలేదు. కారణంఆమెపిల్లలు కావాలనుకోకుండడమే!

ఆమె పదిహేనో ఏట మొదటి వివాహము జరిగింది. 'అంత చిన్న వయస్సులో వివాహంచేసుకోడంతప్పుకదూ!' అన్నదట ఆమె తల్లి. ఆమెచెప్పినమొదటితోగాని రెండో అతనితో 'ఇప్పటికి చేసుకోకుంటే యిక అవకాశమేలేదు' అని హెచ్చరించిందట. మూడవ భర్తతో యీమె చాలాకాలం కాపురంచేసింది. ఖర్చుపెట్టే భర్త ప్రేమనిచ్చే మనిషట! తర్వాత యితనికి ఆమెకు తొమ్మిదో భర్త అయ్యాడు. తర్వాత ఒక చెప్పుల వ్యాపారి, ఒక కార్ల వ్యాపారి (వీరితో కాపురం చాలగుమాపాలేపట!) ఒకయిండ్ల నీళ్ళు, యిలావిధంగా వరుసగా ఒకరితెంబడి ఒకరు మారారు. ఇప్పుడున్న 12వ భర్తతో పెళ్ళికాలుమునా అసలు అతను క్రాకుతో కొంతకాలమున్నాడు. తరువాత మా పంతోషంగా ఒక గడపకమంటే అతన్నే వివాహం చేసుకుంటుంది!

●రం 11వ పేజీలో

సంజీవరెడ్డి నాయకత్వానికి లోక్ పార్టీ వ్యతిరేకత!

★ మూడు పార్టీలు కలసి ఎన్నుకోవాలని విజయవాడ సభలో సూచన ★

మొన్న 5 తేది విజయవాడలో లోక్ పార్టీ కార్యవర్గం, శాసనసభ్యుల సంయుక్త సమావేశం జరిగింది.

ఆచార్య రంగా, కందుల ఓబుల రెడ్డి, వెలగపూడి రామకృష్ణ, యస్. రామిరెడ్డి, గౌరిపాటి వెంకటసుబ్బయ్య, వి. వి. రమణ, కేలబు రామస్వామిచౌదరి, వివిధ జిల్లాలనుండి వచ్చిన కార్యవర్గసభ్యులు; గౌతు లచ్చన్న, నేలకొండ వెంకటరామారావు, గొర్ల సూర్యనారాయణ, అని సీలాద్రిరావురెడ్డి, ఎన్. వెంకటనారాయణదొర, ఎన్. వెంకటయ్య వగైరా శాసనసభ్యులు హాజరయ్యారు.

గోదావరి జిల్లాల్లో వారంరోజులు పర్యటించి రంగాగారు, రామారావుగారితో గూడా 5 తేది వుదయం విజయవాడవచ్చారు. వుదయం ప్రాథమిక సంభాషణలు పార్టీ నాయకులమధ్య జరిగినవి.

మధ్యాహ్నం మూడుగంటలకు రామమోహన్ లైబ్రరీహాలులో పార్టీకార్యకర్తల సమావేశం జరిగింది. విజయవాడలో జరిగేది కార్యవర్గసమావేశమని ప్రకటింపబడ్డా, రాదాపు ఐదువందలమంది కార్యకర్తలుచేరారు. కృష్ణ, గుంటూరు జిల్లాలనుండి ఎక్కువమంది వచ్చారు.

పార్టీ సమావేశంలో ప్రథమంలో లచ్చన్నగారు కాంగ్రెస్‌కట్ల పార్టీధోరణి, అనుయాయ సహకారం (రెస్పాన్సివ్ కో ఆపరేషన్), సహకారసభ్యత్వం, వీటి ఫలితాలనుగూర్చి మూచ్చటించారు.

ఓబులరెడ్డిగారి వుపన్యాసం విని చాలాకాలమైంది. రాయలసీమ తెలుగులో, వుద్వేగంలేని ఆశలంలో ఆయన వుపన్యాసం ప్రత్యేకంగావుంటుంది. ఆయన రెండు క్రొత్త విషయాలనుగూర్చి పార్టీ సభ్యులకు చెప్పారు. ఒకటి రాజధానికి సంబంధించినది, మరొకటి సంజీవరెడ్డిగారి నాయకత్వానికి సంబంధించినది. లోక్‌పార్టీ తీర్మానాల నిర్ణయాన్ని మార్చుకొనుటకు ఎక్కువగా తానుబాధ్యుణ్ణని ఓబుల

శ్రీ తిమ్మారెడ్డి వ్యవహారం



కాళహస్తి వుపఎన్నికలో శ్రీ తిమ్మారెడ్డి ప్రభృతుల ప్రవర్తననుగూర్చి కార్యవర్గంలో ప్రస్తావనవచ్చింది. కాళహస్తి నియోజకవర్గంలో సంజీవరెడ్డిగారిని వ్యతిరేకించడమనేది పార్టీలో నిర్ణయించబడిందేనని, ఆ సమావేశంలో తిమ్మారెడ్డిగారు గూడా వున్నారని, ఈ విషయంలో ఎవరికైనా అనుమానాలుంటే అడగవలసిందిగా గూడా ఆ సమావేశంలో రంగాగారు కోరారని, కాని ఎవ్వరూ ఏమీ అడగలేదని, వి అభ్యర్థిని బలపరచడమనేది రంగాగారికి అధికారమివ్వబడిందని, అందరి నామినేషన్లు కొట్టివేయబడగా, సుబ్బరామానాయుణ్ణి బలపరచారని, కాళహస్తి వర్కర్ల సభలో ఆ జిల్లా కార్యకర్త ఆ విజ్ఞప్తిపైనే ఆ ప్రసక్తి తీసుకరాబడలేదని లచ్చన్నగారుచెప్పారు. 20 సంవత్సరాలుగా కలసి మెలసి మమేకంగా వుండిన తిమ్మారెడ్డి, తమ మధ్య విభేదంరావడం ఆచార్య రంగా ప్రభృతులకు చాల బాధ కల్గించింది. ఓబులరెడ్డిగారుగూడా యీ బాధనే వ్యక్తంజేశారు.

తిమ్మారెడ్డిగారి యీ ప్రవర్తనపట్ల తమ విచారాన్ని, ఆక్షేపణను తెలియజేస్తూ యీ విషయమై తిమ్మారెడ్డి వగైరాలను కలసుకొని ఒక నివేదికను సమర్పించుటకు శ్రీ కందుల ఓబులరెడ్డి, గౌతు లచ్చన్న, యస్. రామిరెడ్డిగారలతో ఒక వుపసంఘాన్ని ఏర్పరచారు. వారు బహుశా 15 తేదిలోపుగనే యీ కార్యక్రమాన్ని నిర్వర్తించగలరు.

తిమ్మారెడ్డిగారు, చిత్తూరు జిల్లావర్కర్లు గూడా సమరసంగా వ్యవహరించి, పార్టీలో వుండే మార్గాన్ని చూడవలసిందిగా కోరుతున్నాము. పార్టీగూడా యిన్ని సంవత్సరాలు సహచరులుగా వున్నవారిని పోగొట్టుకొనక, పార్టీ పురోభివృద్ధికి దోహదమివ్వవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

గారిమాట చెల్లడమూ ఆ కోపంతో వచ్చినందువల్ల తాను నాయకత్వం స్వీకరించవలసి వచ్చిందని సంజీవరెడ్డిగారు చెప్పారని ఓబులరెడ్డిగారన్నారు. రాష్ట్రముఖ్యమంత్రిత్వానికి సంజీవరెడ్డిగారు చాలరని, రాజగోపాలాచారి ముఖ్యమంత్రిత్వానికొస్తే శుభసూచకంగా వర్షాలు పడ్డాయని, సంజీవరెడ్డిగారు రాకతోటే వారిపాలాన్ని వారికే అర్పకెళ్ళుటకు తాము తిరుగా తిరుపతిని సూచించామని, అది తిరిగి పోకే కర్నూలును బలపరచమని తానే చెప్పానని, ఓబులరెడ్డిగారుమాత్రం దాన్ని వ్యతిరే

కించి విజయవాడ కోరారని అన్నారు.

వర్కర్ల సమావేశం అనంతరం అక్కారి పార్కులో బహిరంగసభ జరిగింది. రంగాగారు అన్ని ప్రజాస్వామ్య పార్టీల విశ్వాసాన్ని చూరగొన్న ప్రభుత్వం ఏర్పడాలని, దానికి విరుద్ధంగా ఏర్పడుటను తాము వ్యతిరేకించగలమని చెప్పారు.

తిమ్మారెడ్డిగారి విషయమై ఎవరో జేసిన ప్రశ్నకు అది పార్టీ అంతరంగిక వ్యవహారమని, ప్రశ్నకు సంబంధం లేదని రంగాగారు సమాధానం చెప్పారు.

కార్యవర్గ సమావేశం

భోజనానంతరం రాత్రి కార్యవర్గ, శాసన సభ్యుల సంయుక్త సమావేశం జరిగింది. రంగాగారు అధ్యక్షత వహించారు. తమ కాంగ్రెస్ సహకార సభ్యత్వాన్ని, సంజీవరెడ్డిగారు అధికారానికి వచ్చుటకు ఎలా వినియోగించుకుంటున్నది లచ్చన్నగారు వివరించారు. ప్రకాశం పంతులు, మంత్రి శంకరరెడ్డిగారలు వెలిబుచ్చిన అభిప్రాయాలను బలపరుస్తూ, ప్రజాస్వామ్య వర్గాల విశ్వాసాన్ని చూరగొనగల నాయకుడు ఎన్నిక కావాలని, అతని నాయకత్వాన మిశ్రమ మంత్రివర్గం ఏర్పరచాలని తీర్మానించారు. అంటే ఏ పరిస్థితుల్లోగూడా సంజీవరెడ్డిగారు ఎన్నిక కారాదదని తీర్మానసారాంశంగా వుంటుంది. ఏ ఒక్కపార్టీని పిలిచి, ప్రజాస్వామ్యవర్గాల అభీష్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వ నిర్మాణాని కవకాశమివ్వరాదని గవర్నరును కోరారు. ప్రజాస్వామ్యవర్గాల సమైక్యతకు దోహదమీయగలదనే వుద్దేశ్యంతో కాంగ్రెసు లోక్ పార్టీ సహకార సభ్యత్వాన్ని స్వీకరించిందని, కాని కాముసించిన ఫలితం చేకూరకపోగా, ఆపార్టీ

● తరువాయి 10 పేజీలో

ఆచార్యరంగా, లచ్చన్న, ఓబులరెడ్డిగార్ల వుపన్యాసాలు

రెడ్డిగారు ప్రకటించారు. దూరదృష్టితో శాశ్వతమైన పట్టణాన్ని ఎన్నుకోవాలేగాని, శ్రీబాగ్ ప్యాక్టు పేరుతో తప్పుగా వ్యవహరించడం తగదని, అందువల్ల విజయవాడ గుంటూరులను నిర్ణయించడం వుత్తమమని, తన యీధోరణే పార్టీలో మార్పుతెచ్చిందని, ఈ మార్పుకు కారకులు రంగాగారుగాని, మరెవరుగాని కాదన్నారు. సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిపదవి నాశించడం అతని శ్రేయస్సుకే మంచిది కాదని, యిప్పటికే రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షపదవి, అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గ సభ్యత్వం, రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం... యివన్నీ వున్నాయని, యింకే ఆయనసేవకు, వయస్సుకు మించివున్నాయని, గోపాలరెడ్డిగారిలాంటి పరిపాలనానుభవంగల, రాజకీయరంగంలో సీనియారిటీగల నాయకుండగా అన్నీ తానొక్కడే ఆశించడం తగదని సంజీవరెడ్డిగారికి చెప్పానని, ఆంధ్రరాష్ట్ర వాదాలలో తనమాట చెల్లదమూ, రాజగోపాల

ప్రకాశంచిన్నాంగా గోదావరి పెల్లుబుకుట్ట సంభవించిందని ఓబులరెడ్డిగారు వ్యంగ్యంగా అన్నారు.

రంగాగారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కాదగిన నైతికప్రమాణం సంజీవరెడ్డిగారికి లేదని, ప్రెసిడెంటు పరిపాలన రాకూడదనేదే తమసిద్ధాంతమని, కాని ఎవ్వరి సహకారము లేకుండా, నిరంకుశంగా కుటిలంగా వ్యవహరిస్తే తాము బలపరచలేమని, ప్రెసిడెంటు పరిపాలనంటే తాము భయపడడంలేదని, యిప్పుడు 15 స్థానాలంటే వాటికి రెట్టింపుస్థానాలు సంపాదించుకోగలమనే ధైర్యము తమకుందని రంగాగారు వెలిబుచ్చారు. తమకు నష్టదాయకమైనా శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తూ సర్కారువారికి అనుకూలంగా వుండగలవిధంగా తాము తిరుపతిని రాజధానిగా సూచిస్తే, దానిని త్రోసిపుచ్చడం జరిగిందని, శాంతముందు ఏకగ్రీవంగా తిరుపతిని బలపరచిన రాయలసీమ సభ్యులుగూడా అనూహ్యంగా ఆక్షేపించలేదని,



కామినియా నూనె

(రిజిస్టర్డు)

చాలకాలంగా మీకు ప్రియమైనది.

వెంట్రుకలు రాలుటను అపి బాగుగపెంచును. వెంట్రుకల మొదళ్ల మీద పనిచేసి వానిని ఆరోగ్యవంతముగా - వల్లగా ఉంచును. మెదడును చల్లగానుంచి నీరసం తీర్చును.

* * *

రెండు బంగారు పోసుప్లాంపులు వంపిన కాంపిదు వంపబడును.

ANGLO INDIAN DRUG & CHEMICAL Co.,
295, Jumma Masjid - P. O. Box 2082,
BOMBAY-2.

పశ్చిమజర్మనీ ఎన్నికల్లో నాజీల, కమ్యూనిస్టుల పరాజయం

ప్రపంచ సమీక్ష

గత ఆదివారం పశ్చిమ జర్మనీలో పార్లమెంటరీ ఎన్నికలు జరిగాయి. పశ్చిమ జర్మనీ శాసనసభను 'బండేస్టాగ్' అని పిలుస్తారు. యుద్ధానంతరం పాట్స్‌డామ్ అగ్రరాజ్య సంధి జరిగినప్పటినుండి జర్మనీ సమస్య ప్రధానమైనదై అపరిష్కృతంగానే నిల్చిపోయినది. ఈ ఎన్నికల ఫలితాలనుగూర్చి ప్రపంచంలోని రాజకీయ పరిశీలకులు ఎక్కువ ఆసక్తితో శ్రద్ధ కనబరుస్తున్నారు.

పశ్చిమ జర్మనీలో అమెరికా, ఇంగ్లాండులలో వలె రెండుపార్టీల పద్ధతి లేకలేదు. కాని డాక్టర్ అడెనాయర్ నాయకత్వాన వున్న జర్మన్ డెమొక్రాట్సు, హెర్ ఎరిచ్ ఓలెన్ హోయర్ నాయకుడుగాగల సోషలిస్టులు ప్రధాన రాజకీయ శక్తులుగా వున్నారు. వీరు కాక మరో నాలుగైదు ముఖ్యమైన రాజకీయ పార్టీలు రంగంలో నిలిచియున్నవి.

1949 లో మొత్తం 402 స్థానాలలో సోషలిస్టులు 131 స్థానాలు గెల్చుకున్నారు. అడెనాయర్ పార్టీ జర్మన్ డెమొక్రాటులు 145 స్థానాలు గెల్చుకొన్నారు. మరో రెండు కొయలిషన్ పార్టీలు — ఫ్రీ డెమొక్రాట్సు 51 స్థానాలు, జర్మన్ పార్టీ 20 స్థానాలు వరుసగా గెలుపొందారు. కాని నేడు బండేస్టాగుకు 487 స్థానాలవరకు పెంచబడింది.

ఇతర దేశాలలో మాదిరిగా ఇంగ్లండులోవలె ఇతర దేశాలలోనైనా ఎన్నికలు సాధారణముగా జరుగుతూవుంటవి. కాని జర్మనీ పరిస్థితులు వేరు. హిండెన్‌బర్గ్ హిట్లరుకు అధికారాన్ని అప్పచెప్పే మూడు మాసాల ముందు 1932 నవంబరులో జర్మనీ అంతటా ఎన్నికలు జరిగాయి. తర్వాత 1949 లో పశ్చిమ జర్మనీ వరకే ఎన్నికలు 17 సంవత్సరాలతర్వాత జరగడం ప్రారంభించింది. నాటి ఎన్నికలు యుద్ధములో అపజయం పొందినపట్టి, అగ్రరాజ్యాల ఆధీనంలో జరిగినవి కాబట్టి వాటికేమంత ప్రాముఖ్యమివ్వలేదు. కాని నేడు వాతావరణము మారింది. ఎప్పటిచూచినా జాతీయ భావం పెల్లుబుకుతూవుంది. అగ్రరాజ్యాల పారతంత్ర్యమునుండి బయటపడాలని జర్మన్ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

ఎన్నికలలో పాల్గొంటున్న పార్టీలు

1949 లో 10 పార్టీలే ఎన్నికలలో పాల్గొంటే నేడు 18 రాజకీయపక్షాలు ఎన్నికలలో పాల్గొన్నవి. ఈ పార్టీలన్నీ మూడు కోట్ల సుమారు లక్షలమంది ఓటర్లను ప్రార్థించడం. కాని యీ పార్టీలన్నింటిలోను మూడు ప్రధానపార్టీలే రంగంలో నిలబడి నూటికి 80 పైగా ఓట్లను సంపాదించ శక్తిగలిగివున్నవి. మెజారిటీ ఓటర్లు వారివైపే మొగ్గియున్నారు. ఈ మూడుపార్టీలు (1) డాక్టర్ కోన్రాడ్ అడెనాయర్ నాయకుడుగాగల క్రిస్టియన్ డెమోక్రాటిక్ యూనియన్. (2) హెర్ ఎరిచ్ ఓలెన్‌హోయర్ నాయకత్వానవున్న సోషల్ డెమోక్రాటిక్ పార్టీ, (3) వైస్-చాన్స్‌లర్ ఫ్రాంజ్ బ్లూచర్ నాయకుడుగాగల ఫ్రీ డెమోక్రాటిక్ పార్టీ. వీరేగాక హెర్ హెన్రిచ్ హెల్వెగ్ నాయకత్వానవున్న ది జర్మన్ పార్టీ, మాక్స్ రెయిమాన్ నాయకత్వాన వున్న కమ్యూనిస్టుపార్టీ, వాల్డెమర్ క్రాఫ్ట్ నాయకుడుగాగల ఆల్-జర్మన్ రెఫ్యూజీ బ్లాకు, తటస్థంగావున్న గుస్టావ్ హెనిమాన్ నాయకుడుగాగల ఆల్ జర్మన్ పీపుల్స్ పార్టీ, జర్మన్ రీచ్ పార్టీ. ఈ పార్టీలు కొంత జాతీయ స్వభావంగలిగి రాజకీయ పరపతిగలిగియున్నవి.

ప్రచారముల ధోరణి

ఎన్నికల ప్రచారంలో కూడా, విదేశాంగ సమస్యలనుగూర్చి అంతగా కేంద్రీకరణ జరగలేదు. కాని పరస్పర దూషణలు, నిందారోపణలు స్పష్టంగా కనుపించాయి. సోషలిస్టులను దేశద్రోహులని, వారు తూర్పుజర్మన్ కమ్యూనిస్టుల ఆర్థిక సహాయము స్వీకరిస్తున్నారని డాక్టర్ అడెనాయర్ నిందారోపణలు ప్రారంభించాడు. అదే విధంగా అడెనాయర్ అమెరికాబంటు అని, యుద్ధోన్మాది అని సోషలిస్టులు పరస్పర దూషణకు ప్రారంభించారు. జర్మన్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ పార్టీ రాజకీయాలకు దూరమై తన అభ్యర్థులను ఎన్నికలలో నిలిపి ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా దీని ప్రభావము ఎన్నికల ప్రచారంలో స్పష్టమౌతున్నది. దీని సభ్యత్వము 60 లక్షలుంది. బండేస్టాగ్‌కు మంచివారిని ఎన్నుకోవలసిందిగా కరపత్రాలు వేసి పంచిపెట్టింది. ఫెడరేషన్ సానుభూతి సోషలిస్టులకుండనే వుంది.

ప్రధానసమస్యలు

కమ్యూనిజం గాని, నాజీతత్వంగాని ఎన్నికల ప్రచారధోరణిలో గోచరించలేదు. పశ్చిమ జర్మనీలో కమ్యూనిస్టుపార్టీ చాలా బలహీనమైన రాజకీయశక్తి. రూర్ పారిశ్రామిక ప్రాంతంలో ఒకటి రెండు నియోజకవర్గాలలో వారికి కొంత బలమున్నది. ఎన్నికలలో మత ప్రసక్తియము విశదీకృతంగావుంది. కాథలిక్ చర్చి అడెనాయర్‌ను పూర్తిగా బలపరుస్తున్నది. దక్షిణ జర్మనీలోను రైన్‌లాండులోను కాథలిక్ మత ప్రభావం ఎక్కువగావుంది. దానికి తోడు రూర్ పెద్ద పారిశ్రామికుల ధనసహాయంకూడ అడెనాయర్‌కు వుంది. జర్మన్ ఎలక్షన్ నిబంధనలలో ఎన్నికల ఖర్చులనుగూర్చి పరిమితులేమీ లేవు. సోషలిస్టులకు ప్రొటెస్టెంట్ చర్చి సహకారమున్నది. సామాన్య జర్మనీ కార్మికులందరు ప్రధానంగా కొయలిషన్ పార్టీ లోనేవైపు. సోషలిస్టులు మరోవైపునిలచి అధికారం కొరకు పోరాటం సాగిస్తున్నట్లు కనుపించింది. జర్మనీ ఏకీకరణ సమస్య, జర్మనీ భవిష్యత్ మిలిటరీశక్తి ఆదిగాగల సమస్యలపై జర్మను ఓటర్లు చర్చించుకుంటున్నా, ఎలక్షన్ ఫలితాలవల్ల అవేమీ పరిష్కృతమయ్యేవిగావు. కొందరు పరిశీలకులు భావిస్తున్నట్లు జర్మనీ విభజించబడి అలాగే వుంటుందిగాని ఏకీకరణ అవకాశాలు లేవంటున్నారు. ఏ ఒక్కపార్టీ మెజారిటీ సంపాదించలేదు. ఇంతవరకు పూర్వంవలె మూడు కొయలిషన్ పార్టీలు కలిస్తే బండేస్టాగ్‌లో మెజారిటీ లభించవచ్చు. ఈ మూడు పార్టీలు కలసి ఒక్కుమ్మడిగా ఎన్నికలలో పాల్గొనలేదు. వాటి దృక్పథాలలో కొంత విభేదమున్నది. వారు వేరువేరుగానే ఎన్నికలలో పాల్గొంటున్నారు. ఈతరాజకీయపక్షాల ప్రతిఘటన మూలంగా కొంతమాత్రం తగ్గుదల వుండవచ్చును.

ఎన్నికల ఫలితాలు

3 కోట్ల 80 లక్షల ఓటర్లలో నూటికి 85 మంది ఎన్నికలలో పాల్గొన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించబడినవి. 1949 ఎన్నికలలో బండేస్టాగ్‌లో 10 పార్టీలు ప్రాతినిధ్యం వహించియుంటే, యీ ఎన్నికలలో 6 పార్టీలు

తరువాత 10వ పేజీలో

గూడూరులో వరదబాధితుల నిధికి 7 వేల సేకరణ

శ్రీ దండిమూడి దశరధరామయ్యగారి కృషి:
జిల్లాలో యితరచోట్లగూడా పలుపుర వసూళ్లు

రాపూరు శాసనసభ్యుడు శ్రీ దండిమూడి దశరధరామయ్యగారు యీ క్రిందిప్రకటన గావిస్తున్నారు.

"గోదావరినది పొంగి ఆంధ్రదేశమునకు ఆయువుపట్టు అయిన గోదావరిజిల్లాలలోని సశ్యశ్యామలంగావున్న భూములను రుద్రభూములుగా మార్చివేసింది. ఈవిపత్తు ఆజిల్లాలకేగాక ఆంధ్రదేశమునకే తీరని నష్టమునుకలిగించింది. నిస్సంశయము ఈ విపద్దశనికి గురియైన సోదరులకు, కార్మికుల స్థితి వర్ణింప నలవిగానిది. వాటికి గురియై అలమటించిపోతున్న ప్రజల కష్టాలను సానుభూతితో తీర్చ ప్రయత్నించడం ప్రతిఒక్కరి కర్తవ్యమైయున్నది. కావున యథోచితంగా వరదబాధితులకు సహాయపడవలసిందిగా కోరుచున్నాను"

* * *

శ్రీ దశరధరామయ్యగారు వరదబాధితుల నిధికి రూ 7084–10–9 లు వసూలుచేసి, 'ఆంధ్రప్రభ' ద్వారా బాధితులకందజేశారు. విరాళాలిచ్చిన దాతల పేర్లు దిగువయిస్తున్నాము.

గూడూరు పట్టణం

గోగినేని వెంకటసుబ్బయ్యనాయుడు రూ 1,116; పొన్నలూరు వీరరాఘవరెడ్డి 500; డి. యన్. రెడ్డి 250; సి. ఆర్. రావు 250; ఎల్. యన్. రెడ్డి 250; యం. సుబ్బరామరెడ్డి 250; యన్. సుందరరామిరెడ్డి 250; వి. బలరామరెడ్డి 250; యం. శేషురెడ్డి 250; ఏనుగ వెంకట సర్వారెడ్డి 200; ఏ. ఆదిశేషారెడ్డి 116; ఇ. యస్, కృక్‌పాట్రిక్ 116; శ్రీమతి పి. కృష్ణమ్మ 100; కె. యల్. సర్వారెడ్డి 100; ఏ సుబ్బరామిరెడ్డి 100; కె యం కె. రెడ్డి 100; వైదవారిరెడ్డి 100; గవర్నమెంటు హాస్పిటలు వుద్యోగ బృందం 58; రామచంద్రాఎక్స్‌పోర్ట్స్ 58; వి. వి. గోపాలరెడ్డి 50;

తరువాత 10 పేజీలో

క్రాక్రర కామాక్షయ్య

పక్షవాతనివారణడిపో

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, నొప్పు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు.

వ్యాధివివరము తెలుపుడు - యింతకుమించిన ప్రశంసలా లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య.

పక్షవాతస్పెషలిష్టు (రిజిష్టర్డు) ఆయుర్వేదప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

పాత్రుడుగారి **బాల సంజీవిని** (Regd.)


పిల్లల లివర్ & ప్లీహ వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోను 85254 రు.

బ్రాంచి:- 7, సారంగపాణికోవిల వీధి - కుంభకోణము.

అన్ని మందుల షాపులలోను దొరుకును



శాస్త్రీయమైన

భృంగామలకతైలం

కల్పాశ్రమము — నెల్లూరు

స్వదేశీ తత్వాన్ని ప్రభుత్వం పెంపొందించాలి!

నిరుద్యోగ సమస్య : పార్లమెంటు చర్చ

నిరుద్యోగసమస్యపై పార్లమెంటులో తీవ్రమైన చర్చ జరిగింది. ఆచార్య అగర్వాల్ కొన్ని సూచనలిచ్చినట్లు, కొంతమంది దీన్ని రాజకీయస్వార్థాలకు వినియోగించుకుంటున్నారు. కేవలం పేరుకోసమో రాజకీయాలకు పవిత్రమైన స్వాతంత్ర్య వినోదాన్ని, నిరుద్యోగినంగా పరిగణిస్తూ విలపిస్తూహూర్చోవడం చేతకొత్తవాడు చేయు దగిన పనిగాదు.

పర్యాలోకనం

దేశములో నిరుద్యోగం లేదనిగాదు. యిది కరకు వున్నదానికంటే పెరుగుతున్నదిగూడా. అయితే యిందులో గమనించవలసిన విశేషం గూడా ఒకటున్నది. వుద్యోగాల లభ్యంకావడము తక్కువయింది. దానితోపాటు నిరుద్యోగతా పెరుగుతున్నది. ఈ సమస్యను యెట్లా పరిష్కరించాలనే దానిలో ప్రభుత్వానికి తగిన సూచనలిచ్చేస్తూ, ఆందోళనచేయాలేగాని, దానికై కష్టతోకలు తొక్కడం తగదు.

ప్రతిఒక్కరికి జీవనావకాశాలు కలుగజేయుటకలసిన కార్యక్రమం మన రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. అలాంటప్పుడు ప్రభుత్వం విధిగా యీ సమస్యా పరిష్కారానికి పూనుకోవలసి వుంటుంది.

దేశంలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని కార్యసాధ్యమైనంతవరకు తగ్గించుటకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే చెప్పవచ్చు. ప్లానింగ్‌కమిషన్ నిరుద్యోగ నిర్మూలనకు పదకొండు మూకార్యాలతో కూడిన ఒక కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వాలకు సూచించింది. కుటీరపరిశ్రమల అభివృద్ధి, చిన్న వ్యాపారాలకు సహాయం, సాంకేతికనిపుణుల తరఫీను, రవాణా, విద్యుత్తు మొదలైన విషయాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించింది. ఇవన్నీ మంచి సూచనలే. ఇవి కార్యరూపంలోకి వచ్చినట్లయితే నిరుద్యోగసమస్యలో కొంత తగ్గుదల కనిపించవచ్చు.

అట్లాగే విశేషవస్తువుల దిగుమతిని పూర్తిగా అరికట్టి, ఆవశ్యవస్తువుల వుత్పత్తిని పెంచే దేశంలోనే ప్రోత్సహించడం అవసరం. ఒక్క విలాసవస్తువుల పైనే ఎన్నోకోట్లు విదేశాలకు ధారపోస్తున్నాము. కొంతమంది రహస్యంగా విదేశాలకు పంపుతున్నారు. ఈ విధంగా ప్రభుత్వానికి తగిన సూచనలిచ్చేస్తూ, ఆందోళనచేయాలేగాని, దానికై కష్టతోకలు తొక్కడం తగదు.

ప్రతిఒక్కరికి జీవనావకాశాలు కలుగజేయుటకలసిన కార్యక్రమం మన రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. అలాంటప్పుడు ప్రభుత్వం విధిగా యీ సమస్యా పరిష్కారానికి పూనుకోవలసి వుంటుంది.

దేశంలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని కార్యసాధ్యమైనంతవరకు తగ్గించుటకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే చెప్పవచ్చు. ప్లానింగ్‌కమిషన్ నిరుద్యోగ నిర్మూలనకు పదకొండు మూకార్యాలతో కూడిన ఒక కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వాలకు సూచించింది. కుటీరపరిశ్రమల అభివృద్ధి, చిన్న వ్యాపారాలకు సహాయం, సాంకేతికనిపుణుల తరఫీను, రవాణా, విద్యుత్తు మొదలైన విషయాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించింది. ఇవన్నీ మంచి సూచనలే. ఇవి కార్యరూపంలోకి వచ్చినట్లయితే నిరుద్యోగసమస్యలో కొంత తగ్గుదల కనిపించవచ్చు.

అట్లాగే విశేషవస్తువుల దిగుమతిని పూర్తిగా అరికట్టి, ఆవశ్యవస్తువుల వుత్పత్తిని పెంచే దేశంలోనే ప్రోత్సహించడం అవసరం. ఒక్క విలాసవస్తువుల పైనే ఎన్నోకోట్లు విదేశాలకు ధారపోస్తున్నాము. కొందరు

నరసింహదేవర సత్యనారాయణ

భారతీయ కిసాన్ మజ్దూర్ ఆంధ్రశాఖ అధ్యక్షులు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు 9 తేదీ నెల్లూరుకువచ్చిన సందర్భంలో, శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారియింట్లో స్థానిక కార్యకర్తల సమావేశం జరిగింది. వివిధ పార్టీలకు చెందిన వారు, పత్రికా ప్రతినిధులు హాజరయ్యారు. సత్యనారాయణగారు సమాజ ఆదర్శాలను గూర్చి, గోదావరివరదలనుగూర్చి ఉపన్యసించారు.

ప్రీమియర్ చిట్ కార్పొరేషన్ లిమిటెడ్ - మద్రాస్

* * *

నెల్లూరు అత్తిరేట అగ్రహారంలోని ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ యిండియా ఆవరణములో వుండు, ప్రీమియర్ చిట్ కార్పొరేషన్ లిమిటెడ్ (మద్రాసు) నెల్లూరుశాఖ తరఫున రు 2000: రు 1000, రు 500, రు 250 ల చీటీలు ప్రారంభించబడును.

దరఖాస్తుకు ఆఖరుతేదీ 20—9—1953

పాట తేది 24—9—1953

(బోర్డు అనుమతిని)

డా. యస్. రఘునాథసింగ్,

డైరెక్టరు.

నందలూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 212 of 1947.

కొండూరు మాదారెడ్డి - సాకిన - కొండూరు, రాజంపేటతాలూకా —వాది.

(1) బుక్కాయపల్లె చంద్రియ్య (2) శ్రీనివాసులు - సాకిన - 1-వ ప్రతివాదికి తెగచర్ల, ఆత్మకూరు తాలూకా. 2-వ ప్రతివాదికి కాటిపర్తి, రాపూరుతాలూకా —ప్రతివాదులు.

1-వ ప్రతివాదికి:- యీ నెంబరులో వాది మేజర్ అయియుంటున్నాడు. మేజర్ గా డిక్లేర్ చేయవలయుననియు, డిక్రీని అమలుపర్చవలయుననియు కోరుకొంటున్నాడు. ఇందును గురించి మీ ఆక్షేపణలున్నయెడల 1—10—53 తేదీన కోర్టులో హాజరై మనవిచేసుకోవలెను.

—ఎం. రాఘవరెడ్డి — వాదిఅడ్వకేట్.

నెల్లూరు సబ్ కోర్టులో

E. P. 192 of 52. O. S. 152 of 47.

(2) కలాల బలరామరెడ్డి —వాది.

కంబిపాటి వెంకటసుబ్బారెడ్డి —ప్రతివాది.

యీ నెంబరున్న ప్రతివాదికిలూకు షెడ్యూలు శాఖలా స్థిరాస్థి 28—9—1953 తేదీన నెల్లూరు జిల్లాకోర్టువద్ద యీలము జరుగబడును. గనుక యావన్మందికి తెలియజేయడమైనది.

—: షెడ్యూలు :—

(1) రాపూరు తాలూకా అయ్యగారిపాళెం గ్రామంలో నెం 175 రు పట్టా సర్వే నెం 199/1 రు యం 2—74 ట్లలో సమిష్టిన యం 0—20 ట్లు కిమ్మత్తు రు 400—0—0 లు.

(2) నెం 177 రు పట్టా సర్వే నెం 211 రు యం 2—11 ట్లలో సమిష్టిన యం 1—20 ట్లు కిమ్మత్తు రు 2400—0—0 లు.

(3) నెం 177 రు పట్టా సర్వే నెం 212 రు యం 2—36 ట్లలో సమిష్టిన యం 0—68 ట్లు కిమ్మత్తు రు 1260—0—0 లు.

—వి. రామస్వామయ్య - వాదిఅడ్వకేట్.

పెళ్లికట్నం రూ 116

శ్రీ దేగా రామిరెడ్డిగారి పుత్రుడు, దేగా గంగిరెడ్డిగారి స్వీకారపుత్రుడు ఆయుష్మంతుడు రామగోపాలరెడ్డికి, కాటికర్తి శ్రీ బట్టిపాటి రామిరెడ్డిగారి పుత్రిక సౌభాగ్యవతి వరలక్ష్మికి 10 తేది నెల్లూరు శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో జరిగిన వివాహ సందర్భంలో వధూవరుల తరఫున చెరి అర్థమాటు వరహాల్లు 'జమీన్ రైతు'కు విరాళమిచ్చి సాయపడినందుకు కృతజ్ఞులము. వధూవరులకు మా శుభాశీర్వాదములు.

—నెల్లూరు వెంకట్రామానాయుడు,

మేనేజింగ్ ఎడిటర్

జమీన్‌రైతు

4—9—1953 :: శుక్రవారం

శ్రీ విజయ భాద్రపద శుద్ధ తదియ

బియ్యం ధరల పెరుగుదల

బియ్యం ధరలు రోజురోజుకు పెరిగిపోతూనే వున్నవి. బియ్యం ప్రజలయొక్క ముఖ్య ఆహార పదార్థము. బియ్యం ధర పెరుగుదల అంటే ప్రజల జీవితంతో చెలగాటమన్న మాట. సామాన్య ప్రజలు, మధ్యతరగతుల వారు యిప్పటికే పెరిగియున్న ఆహార పదార్థాల ధరలతో సతమత మౌతున్నారు.

కంట్రోళ్లుండిన కాలంలో బియ్యం ధరలు, నేటి మార్కెటు ధరలు పోల్చిచూస్తే నూటికి 60 వంతులు పెరిగియున్నవి. నాడు శేరుబియ్యం రు 0—7—0 లు ఖరీదువుండేది. నేడు మార్కెటులో బియ్యం ధర శేరు 1.కి 0—12—0 ల వరకు అమ్ముతున్నారు.

సామాన్యరైతులు యింతకు పూర్వమే తమ వద్ద నిల్వయున్న ధాన్యం అమ్మకొన్నారు. ఇప్పుడు నిల్వయున్న ధాన్యం అంతా భూస్వాములు, పెదరైతులవద్దనే వుంది. గోదావరి వరద బీభత్సంతో ఆంధ్రుల ధాన్యాగారమైన గోదావరీతీర ప్రాంతం ధాన్యపు నిల్వలన్నీ నీటిపాలైనవి. దీనికితోడు ఆంధ్రరాష్ట్రం అక్టోబరు 1 నాటికి నిర్మాణం జరుగనున్నది. దీనితో దక్షిణ జిల్లాలనుండి వ్యాపారస్తులు స్పెకులేటర్లు హడావిడిగావచ్చి ధరలు పెంచి ధాన్యం నిల్వలు, బియ్యం నిల్వలు కొనివేస్తున్నారు. ధాన్యం నిల్వచేసియున్న భూస్వాములు దీన్ని అవకాశంగా తీసికొని ధాన్యం పుట్టి 1.కి రు 400/– మించి పెంచివేసేట్లుగా వుంది. అసలు ధాన్యం బయట పెట్టడమేలేదు. అందువల్లనే బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి.

చౌకడిపోలలో బియ్యం చాలా నాసిరకంగా వుంది. అందువల్ల చౌకడిపోలలోవిబియ్యాన్ని ఎవరూ కొనడంలేదు. శేరు 1.కి 0—11—0 ధరతో అమ్ముతున్నారు. మార్కెటు ధరలకు వీటికి తేడా కనుపించడంలేదు. అందువల్ల చౌకడిపోల లాభాన్ని ప్రజలు పొందలేకపోతున్నారు.

ఈ ధరల పెరుగుదల హడావిడితో పేదల కుటుంబ బడ్జెటులు తల్లక్రిందై పోతున్నవి. ప్రభుత్వం చూస్తూ కూర్చోవడం న్యాయంకాదు. ఇది ప్రజల జీవితసమస్య. ధరలను అదుపులో నుంచిగాని, చౌకడిపోలలో సర్బరీ తెప్పించి మంచిబియ్యం అమ్మించే ఏర్పాటు వెంటనే చేయడం ప్రభుత్వధర్మం.

ఆంధ్రరాజకీయాలు

(మొదటిపేజీ తరువాయి)

రదుకోవచ్చునని ఆయనతోరణినిబట్టి మనం వూహించవచ్చు. కాని అఖిలభారతపార్టీ ఆయనకు సహకార సభ్యుడుగుటకుగూడా అధికారమిచ్చినట్లులేదు. ఆ విషయం అఖిలభారత కార్యదర్శి శ్రీ గోరె ప్రకటించారు కూడా.

శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు మొన్న కర్నూలులో మాట్లాడుతూ, మంత్రివర్గాల కొరకు ఒక పార్టీని వదలి మరొక పార్టీలో చేరమని ఆహ్వానించడం సభ్యతగాదని, ప్రకాశం పంతులుగాని, తాముగాని ప్రజా సోషలిస్టు పార్టీని వదలి కాంగ్రెసులో చేరబోయేదిలేదని ప్రకటించారు. ప్రకాశంగారు నాయకుడుగా పి. యస్. పి. కె. యల్. పి ల సహకారంతో మంత్రివర్గ మేర్పడాలని సూచించారు.

ఇక ప్రజా సోషలిస్టుపార్టీలోని సోషలిస్టులు విజయనగరం రాజా ప్రభృతులు అసలు కాంగ్రెసు సహకార సభ్యత్వాన్ని అంగీకరించేట్లుగూడాలేదు.

ఈ పరిస్థితుల్లో ప్రకాశంగారు ఏమి నిర్ణయం తీసుకుంటారో అదేది ఖచ్చితంగా చెప్పలేము. కాని ఏ పరిస్థితుల్లోను అధ్యక్షుని పరిపాలనకు అవకాశమివ్వమని ప్రకాశంగారు స్పష్టంచెప్పారు. నిన్న నేడు మద్రాసునుండి వినవస్తున్న వార్తలనుబట్టి ప్రకాశంగారు అవసరం ప్రజాసోషలిస్టుపార్టీకి రాజీనామాయిచ్చి, కాంగ్రెస్‌లో ప్రవేశించి, ముఖ్యమంత్రిత్వాన్ని స్వీకరించవచ్చునని తెలుస్తున్నది. ఏ పద్ధతి మీదనైనా ప్రకాశంగారు కాంగ్రెస్‌లోకి రాగలరని మనం విశ్వసించవచ్చు.

లోక్‌పార్టీ

విజయవాడ సమావేశంలో ముగ్గురుకలసి నాయకుణ్ణి ఎన్నుకోవాలని తీర్మానించింది. తీర్మానం ధ్వనినిబట్టి, రంగా, లచ్చన్న గారల వుపన్యాసధోరణులనుబట్టి సంజీవరెడ్డిగారి నాయకత్వానికి ఏపరిస్థితుల్లోగూడా అంగీకరించరని మనం అర్థంచేసుకోవచ్చు. కాని మూడు పార్టీలుచేరి నాయకుణ్ణి ఎన్నుకోవాలనడం సబబుగా వుందిగాని, వ్యక్తిగతంగా పేరుచెప్పి ఫలానివారు పనికిరారనడం వుచితంగాలేదు. ఏదైన ఒక సూత్రాన్ననుసరించి పోవాలెగాని, వ్యక్తులతో సంబంధముండగూడదు. కాంగ్రెస్‌తో సహకరించే రెండుపార్టీలకు, కాంగ్రెసులోని కొంతమందికి తన నాయకత్వంపై విశ్వాసంలేదని తెలుసుకొని సంజీవరెడ్డిగారు తనంతటాను తప్పుకుంటే సరేగాని, ముగ్గురు కలసి ఎన్నుకున్నా అతనే ఎన్నుకోబడితే ఎట్లా వ్యతిరేకించగలం? అట్లా వ్యతిరేకించడం మనం కోరే ప్రజాస్వామ్య సూత్రానికే విరుద్ధంగదా! అందువల్ల వ్యక్తిగతంగా ప్రతిష్ఠించారనేది లేకుంటే హుందాగా వుంటుంది.

ప్రకాశంగారుగూడా కాంగ్రెస్‌లోచేరో, సహకార సభ్యత్వాన్ని స్వీకరించో సుస్థిర మంత్రివర్గ నిర్మాణానికి పూనుకోబోతున్నారు. లోక్‌పార్టీగూడా తమ సహకారసభ్యత్వాలను నిల్పుకొని, మంత్రివర్గనిర్మాణములో సహకరించి తమ విశాలహృదయాన్ని, సుహృద్భావాన్ని ప్రదర్శించాలని కోరుకున్నాము.

గోపాలరెడ్డిగారి సూచన

ప్రకాశం - రంగా - సంజీవరెడ్డిగారలు కలసిన మంత్రివర్గం ప్రథమంలో ఆంధ్రకేర్పడాలని శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు గావించిన విజ్ఞప్తి కొంతవరకు కార్యరూపాన్ని ధరిస్తున్నది. ఆయన కోరినట్లు ప్రకాశంగారు కాంగ్రెస్‌తో ఏదో ఒక సంబంధం పెట్టుకోబోతున్నాడు. రంగాగారు పార్లమెంటును వదలి రాష్ట్రరాజకీయాలకువస్తే ఎంతో వుపయుక్తంగా వుంటుంది. కాని ఆయన యిప్పుడు రాకపోయినా లోక్‌పార్టీ సహకారం లభించగలదని కోరుకొంటున్నాము.

సంజీవరెడ్డిగారుగూడా చేరాలె!

ప్రకాశంగారు కాంగ్రెస్‌లోచేరి ముఖ్యమంత్రిఅయినా, సంజీవరెడ్డిగారుగూడా మంత్రివర్గంలోచేరి ప్రధానశాఖలను నిర్వహించవలసి వుంటుంది. ఒకసారి ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రకాశంగారు మరొకరిక్రింద మంత్రిత్వాన్ని స్వీకరించే అవకాశం లేదుగాని, సంజీవరెడ్డిగారు ప్రకాశంగారి ముఖ్యమంత్రిత్వంలో మంత్రిగాచేయుటకు ఎలాంటి ఆక్షేపణా వుండకూడదు. ప్రకాశంగారు, సంజీవరెడ్డిగారు, లోక్‌పార్టీ సభ్యులు, వీలుంటే వెంకట్రామ, గోపాలరెడ్డి ప్రభృతులు మంత్రివర్గంలో వుండి నడిపితే అది సుస్థిరమైనదేగాక, ప్రజాభిమానాన్నిగూడా చూరగొనగలదు. వ్యక్తులు కొంత నష్టమైనా రాష్ట్రశ్రేయస్సుదృష్ట్యా సంజీవరెడ్డి ప్రభృతులు సుస్థిర మంత్రివర్గానికి తోడ్పడ సిద్ధపడాలని కోరుకొంటున్నాము.

వి. ఆర్. కాలేజిలో విద్యార్థికి కత్తిపోటు!

వి. ఆర్. కాలేజిలో బి. ఏ. (రెండవ సంవత్సరం) విద్యార్థి సుబ్బరామరెడ్డి అనే అతను, 10 తేదీ సాయంకాలం 4 గంటలకు కాలేజి ఆవరణంలోనే, ఆ క్లాసుకు చెందిన శేషయ్య అనే అతణ్ణి కత్తితో పొడవగా తప్పిపోయి కాలికి మాత్రం దెబ్బతగిలింది. వెంటనే హాస్పిటలుకు పంపి చికిత్స చేయించారు. సుబ్బరామరెడ్డి, శేషయ్య యిద్దరూ స్నేహితులేనని, ఏదో చిన్నవిషయంలో వివాదపడ్డారని, దాని ఫలితమే యీ సంఘటనని తెలుస్తున్నది. పొడిచినవాడు, దెబ్బతిన్నవాడు యిద్దరూ భాయి భాయి అయ్యారట. కాని యిలాంటి పూనుకచర్య కాలేజి ఆవరణంలో జరగడం సహించరానిది. కాలేజి అధికార్లు యీ విషయంలో ఏమిచర్య తీసుకుంటారో చూడవలసివుంది.

—మా. వి.

జిల్లాలో కలరా

ఈ నెల 5 వ తేదీతో అంతమైన వారంలో:-

తాలూకా	గ్రామాలు	సోకిన	మరణించిన
ఆత్మకూరు	1	1	1
దర్శి	1	4	1
గూడూరు తా॥	4	11	0
గూడూరుటవున్	1	19	1
కందుకూరు	1	1	0
కావలి	3	6	3
కోవూరు	6	12	3
నెల్లూరు	13	30	8
రాపూరు	4	9	3
ఉదయగిరి	3	18	4
వెంకటగిరి	2	3	2
మొత్తం:	39	114	36
నెల్లూరుటౌనులో బయటినుంచి వచ్చినవి		29	7
,, టవునువి		1	0

నెల్లూరు కలరా షెడ్డులో తే 11—9—53 న అంతమైన వారంలో 40 మంది చేర్చబడిరి. 12 మంది మరణించారు. షెడ్డులో 40 మంది చేరుస్తున్నారు.

ఈవారంలో అన్నితాలూకాల్లో, (నెల్లూరు టౌనుసహా) 22402 మందికి సూదిమందు వేయబడినది.

నెల్లూరు నలుచెరగుల్లో

• విమర్శకుడు

సోమశిల ప్రాజెక్టు

దీనియొక్క ప్రాధాన్యము దినదినము హెచ్చిపోతున్నది. ఇదిలేకపోతే నాగ డెల్టా అట్లా వుంచి డెల్టాగూడా దెబ్బతినిపోతుంది. ఈ సంవత్సరం ఇంతవరకు డెల్టాలో పైర్లుయొక్క కోతడం, వేసినపైర్లవరకు ఎండిపోతుండడం చూస్తున్నారు. ఈ మధ్య గోపాలరెడ్డిగారు ఢిల్లీ వెళ్లినపుడు దీనికి సంబంధించిన వివరములు సేకరించారు. ఢిల్లీ ప్రభుత్వంకూడ దీని అవసరాన్ని గుర్తిస్తూ యిదివరకు అనుకున్నంత మొత్తం దీనిమీద పెట్టుబడి పెట్టవలసిన అవసరములేదని, ఏ నాలుగైదు కోట్లతోనే ఆనకట్ట నిర్మించడానికి వీలవుతుందని చెప్పినారట. శ్రీ రామచంద్రారెడ్డిగారుకూడ యీ విషయమై ఢిల్లీలో తగిన కృషి చేస్తున్నారు. మనం ఇక్కడ చేయవలసిన కృషి చాలావున్నది. ఇదివరకు 7 గురు సభ్యులతో ఒక సంఘం యేర్పడి అది అసంపూర్ణంగావున్నది. ఆ సంఘానికి తక్కిన సభ్యులను కోఆప్టు చేసుకొని అధ్యక్ష కార్యదర్శులేర్పడి కార్యక్రమం ప్రారంభించవలసియున్నది. దానికేర్పరచిన అంగనిర్మాణంప్రకారము సభ్యులను చేర్చుకొనుట, కొత్త సంఘము వరకు రెండు సభలు జరిపి నూతన సంఘముయేర్పడుట అవి జరుగవలసియుండును. కాని అంతవరకు నిలబడకుండా తాత్కాలిక సంఘం డబ్బు వసూలుచేసి ఒక సాంకేతికనిపుణుని యేర్పాటు చేసికొని దీనిక్రింద పారుదలగు భూమి, దీనివల్ల వచ్చు వరుమానము యీ ప్రాజెక్టు నిర్మాణానికి అగు ఖర్చు మొన్నగు వివరములు సేకరించి విజ్ఞప్తిని తయారుచేసి ప్రభుత్వానికి నివేదించి తగిన ఆందోళన చేయవలసియుండును. ఈ సంఘానికి కన్వీనరుగావుండు బంగల్లు కోదండరామరెడ్డిగారు తక్షణం యీ కార్యక్రమానికి పూనుకొనవలసిందిగా కోరుచున్నాము.

గూడూరు కోర్టు

కొందరు వకీళ్ళు నెల్లూరువదలి గూడూరో నివాసం యేర్పరచుకొంటున్నారు. మరికొందరు అక్కడ ఒకఆఫీసు, ఇక్కడ ఒకఆఫీసు పెడుతున్నారు.

శేషసాయి శ్రీ రా స్వా మి నా యు డు (2) మామిడిపూడి రామకృష్ణయ్యగారి కుమారుడు దశరథరామయ్య (3) కె. వి. నారాయణరావు (4) మంగమూరు బాలసుబ్రహ్మణ్యం వీరలు గూడూరులోనే నివాసం యేర్పరచుకొంటున్నారు కోడూరు వెంకటరమణారెడ్డి, కనత్తి శంకరంగారలు అక్కడ ఒకఆఫీసు, ఇక్కడ ఒకఆఫీసు పెడతారట. తక్కినవకీళ్ల వివరాలింకా సమగ్రంగా తెలియలేదు.

అధికారవర్గం

కావలి ఆర్. డి. ఓ. నాగేశ్వరరావును కందుకూరుమార్చి అన్నిచెల్లినుండి శ్రీ. నారాయణమూర్తిని కావలికి వేశారట. నాగేశ్వరరావు గారు పాలించ యోచనలు. ఎక్కువపని చేయ వలసినవారు. కాని అతిమితమయ మైన పాలనలను పెద్దఅధికారులుగా చేసిన చోటంతా వీరలమీద అసహజమైన ఫిర్యాదులెన్నో వస్తున్నవి. గూడూరు డి. శ్రై. యస్. పి. గా వుండిన ముకుగేశంగారిమీద యెన్నో ఫిర్యాదులు రాబడి నివాసం పాతకులన విరిచేసి. ఈవిధంగా సక్రమ పనిచేయుచపోతే ముందుముందు పాలనలను ఫిర్యాదులు నివసించుతో ప్రభుత్వం గమనించ

కలసియుంటుంది. ఈవిషయాన్ని గమనించి యిప్పటికి నియమింపబడిన అధికారులు మొదలకు దసంగతిగి నిద్రిత కారాధించకుండా కష్టపడి పనిచేసి మంచిపేరు తెచ్చుకుందురుగాక!

నెల్లూరు డిప్యూటీ తాసిల్దారు మారపాటి రామకృష్ణారెడ్డిగారిని ఆత్మకూరు తాసిల్దారుగా నియమించి వారికి బదులు వి. సూర్యనారాయణమూర్తిగారిని డిప్టీ తాసిల్దారుగా నియమించినారు.

గయు ప్రయాణికులకు సలహా

గయలో పిత్రుపక్ష ఉత్సవము 23-9-53 నుండి 7—10—53 వరకు జరుగునవియు ఆప్రాంతంలో కలరావున్నది గనుక అక్కడకు పోదలచినవారు ముందుగా కలరాసూదిమందు వేసికొని పోవలెనని ఆరోగ్యశాఖవారు హెచ్చరిస్తున్నారు.

కాంగ్రెసు నాయకుల ఆత్మకూరు సంచారం

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు గోపాలరెడ్డి, ఉపాధ్యక్షులు ఏ. సి. సుబ్బారెడ్డి ప్రధాన కార్యదర్శి బంగల్లు కోదండరామరెడ్డిగారలు యీ నెల 19, 20, తేదులు ఆత్మకూరు తాలూకాలో యీ క్రింది కార్యక్రమంప్రకారము సంచరింతురు.

19—9—53 ఉ 8 గం. చిరమన బహిరంగసభ
9—30 గం. అనుమసముద్రం ,,
11 గం. ఆత్మకూరు విశ్రాంతి
మ. 2 గం. ,, జి. కాం. కార్యవర్గసమావేశం
సా. 4 గం. ,, జి. కాం సర్వసభ్యసమావేశం
,, 5 గం. ,, బహిరంగసభ
20తేది ఉ 7 గం. మహిమలూరు బహిరంగసభ
9 గం. శేవూరు ,,
11 గం. కొత్తపల్లి / నాగిరాళ్లపల్లి } ,,
మ 12 గం. అనంతసాగరం విశ్రాంతి
సా. 3 గం. ,, బహిరంగసభ
,, 5 గం. కలటంపాడు ,,
రాత్రికి నెల్లూరు

ఇతర కాంగ్రెసు నాయకులు యీ పర్యటనలో పాల్గొందురని, యెల్లరు బహిరంగ సభలకు విచ్చేయవలెనని తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు పి. తిరుపతినాయుడుగారు కోరుచున్నారు.

శాస్త్రిగారి శతవార్షికోత్సవం

శ్రీ కళాప్రపూర్ణ వేదం వేంకటరాయశాస్త్రి గారి శతవార్షికోత్సవం 21—12—53 తేదీ నెల్లూరు వర్ధమాన సమాజంవారి యాజమాన్యమున జరుపుటకు పెద్దలు ఉత్సహిస్తున్నారు. పారప్వతగోష్ఠి, శతవార్షికమహాసభ, పురమందిరమున శాస్త్రులవారి రూపపటావిష్కరణము, అభినయ - వ్యాసరచనలందు పోటీ పరీక్షలు - బహుమానవితరణములు, శాస్త్రిగారి నాటక ప్రదర్శనములు, శతవార్షికోత్సవ సంచిక, శాస్త్రిగారి గ్రంథాలయమునకు గ్రంథసేకరణ, శాస్త్రిగారి ముద్రిత అముద్రిత గ్రంథముల ప్రదర్శనము, ఇత్యాది కార్యక్రమములు జరుపుదురు. సంచికకు వ్యాసములు పంపమనియు, పై కార్యక్రమమునకు ఉదారముగ విరాళము లొసగ మనియు శతవార్షికోత్సవ సంఘాధ్య

లు శేషాల లక్ష్మీనరసారెడ్డిగారు, కన్వీనర్ గుఱ్ఱం వెంకటసుబ్బరామయ్యగారలు కోరుచున్నారు.

రూరల్ వెల్‌ఫేర్ కమిటి

నెల్లూరు జిల్లా రూరల్ వెల్‌ఫేర్ కమిటీ సమావేశం పొదలకూరు ఫిర్కాలోచేరిన తేరసేమూరు మజరా కట్టుమూడివల్లిలో 19-9-53 తేది మధ్యాహ్నం 2-30 గం॥కు జరుగునని కలెక్టరుగారు ప్రకటిస్తున్నారు.

పోస్టల్ ఎక్‌స్ట్రా కార్మికుల సభ

ఎక్‌స్ట్రా కార్మికుల పరిస్థితులు చాలా దిక్కుతక్కువగా ఉన్నదని, దానిని హెచ్చించమని తగిన ఆందోళన చేయుటకును, ఆ ఉద్యోగుల సంఘాన్ని స్థాపించుకొనుటకును 4-10-53 తేదీ కోవూరులో సభజరుగుననియు, యక్‌స్ట్రాడిపార్టుమెంటల్ తపాలా పనివారందరూ విచ్చేయవలసిందనియు ఆహ్వాన సంఘంవారు కోరుచున్నారు. ఈ సభకు పార్లమెంటు సభ్యులగు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, బి. యస్. మూర్తి, యం. నానాదాస్, పి. వీరరాఘవస్వామిగార్లను ఆహ్వానించినామనికూడ తెలుపుచున్నారు.

నమ్మకద్రోహం కేసు

నెల్లూరు కోఆపరేటివ్ సేల్సు ఎంపోరియం మేనేజరు నలమోలు వెంకటాద్రినయ్యగారిమీద నమ్మకద్రోహ నేరం మోపబడినది. 1950 లో వీరు యెంపోరియం మేనేజరుగా వున్నట్లున్ను, నాలు దేశీయసైకిలుకు యిర్వదంలో నిజమయిన నాసైకిల్ల కివ్వకుండా సంబంధం లేని సొసయిటీలకు యిచ్చినాడని ప్రాసిక్యూ, నమ్మకద్రోహం నేరాలుమోపబడినవి. నెల్లూరు, అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ పి. మోహనరావుగారు విచారించి 8-9-53 తేదిన తీర్పుచెప్పుతూ ముద్దాయికి 1 సం॥ కఠినశిక్ష విధించిరి.

తుంగభద్రనీరు

నెల్లూరు పెన్నకు సక్రమంగా నీరు రావందున, వేసినపైర్లు దెబ్బతినిపోతున్నందున తాత్కాలికంగా తుంగభద్ర నీరు కడప, కర్నూలు కాలువద్వారా పెన్నలోకి యిప్పించవలసిందని బంగల్లు కోదండరామిరెడ్డిగారు మంత్రి రంగారెడ్డిగారిని కోరడం, వారు చీఫ్ యింజనీయరుకు ఆదేశించడం, తక్షణం నీరు పంపమని టెలిగ్రాములు కొట్టడం అన్నీ జరిగినవి. నీరుమాత్రం వదలారని, తక్కిన వివరాలు తెలియదని యిక్కడ పి. డబ్ల్యు. డి. వారు చెప్పారు. 7 తేదినాడుమాత్రం పెన్నకు కొద్దిగా నీరువచ్చినది. పాడౌతున్న పైర్లకు, వ్యవసాయానికి యిది యెక్కువ వుపకరించగలదు.

కోదండరామిరెడ్డిగారికి అభినందనము

ఆంధ్ర మార్కెట్ కమిటీకి అధ్యక్షులుగా బుర్రా సుబ్రహ్మణ్యంగారిని, ఉపాధ్యక్షులుగా బంగల్లు కోదండరామిరెడ్డిగారిని ఎన్నుకున్నారు. తద్వారా ఎక్కువ వుపకరించి పని

చేయుమని రెడ్డిగారిని అభినందిస్తూ కోరుచున్నాము.

60 వేల దానం

కొల్ల లక్ష్మీనరసారెడ్డిగారు బుచ్చి హైస్కూలుపై కట్టడాన్ని పూర్తిచేయ వ్యవహారం యింకా కార్యరూపం దాల్చలేదు. ప్లానుకు మంజూరి రమ గట్టిస్తావని రెడ్డిగారు తెలిపారట. ఇది కాగితాలమీదకాకుండా సమక్షంలో పరిశీలించి మాట్లాడి వెంటనే కార్యరూపం దాల్చేట్లు చేయుమని జిల్లాబోర్డు ప్రెసిడెంటును కోరుచున్నాము.

ఇనమర్లఖూనీకేసు త్రోసివేత

కనిగిరి తాలూకా ఇనమర్ల పోలీసు స్టేషను పరిధిలో వుండే మల్లప్పకొండకు వరకు బోల్లావులకు అనే ప్రదేశంలో కొత్తపల్లి వాస్తవ్యులు షేక్ ఖాజాబీ భర్తను 1953 జూన్ 15, 18 తేదులమధ్య ఖూనీచేసినారని నేరం. 1వ ముద్దాయి యిన మర్ల కాపురస్థుడు దుగ్గిరెడ్డి చెన్నకరెడ్డికిన్ని కొత్తపల్లి వాస్తవ్యులు షేక్ ఖాజాబీకిన్ని సంబంధమున్నట్లున్ను, 3వ ముద్దాయి పోలీసు వాస్తవ్యుడు రోసుల లక్ష్మయ్యచేత ఖాజాబీభర్తను ఖూనీచేయించినట్లు ప్రాసిక్యూషను. 1వ ముద్దాయిమీద 109, 302 సెక్షన్లక్రిందనున్ను, 2, 3 ముద్దాయిలమీద 302 సెక్షన్ క్రిందనున్న నేరం మోపబడింది. 10-9-53 నెల్లూరు సెషన్సుజడ్జి శ్రీ నారాయణమూర్తిగారు అసెసర్ల అభిప్రాయంతో యేకీభవించి కేసు బుజువుకాలేదని తోసివేస్తూ ముద్దాయిలను విడుదలచేసిరి.

అవి - ఇవి

కర్నూలు హోటలు : కర్నూలు హోటలు ఆలోచన వెల్లటి గోపాలకృష్ణారెడ్డిగారిది భాగం లేదంటున్నారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి 1.కి	395-0-0
జి. బి. 24	,,	390-0-0
కేసర్లు	,,	340-0-0
యుద్ర కేసర్లు	,,	330-0-0
పొట్టిసల్లు	,,	320-0-0
పాట్టివడ్లు	,,	310-0-0
రాగులు	,,	410-0-0
జొన్నలు	,,	510-0-0
బియ్యం మొలగొలుకులు 70 శేర్లబస్తా		50-0-0
నాగలు	,,	45-0-0
యెర్రి బియ్యం	,,	43-0-0
ఉలవలు	తూము 1.కి	25-8-0
పిల్లిపెసలు	,,	22-8-0
పచ్చపెసలు	,,	28-0-0
నల్లపెసలు	,,	33-0-0
మినుములు	,,	40-0-0
కోతమిర్చి	వీ. 1.కి	4-4-0
చింతపండు పేలు	వీశ. 1.కి	1-4-0
బెల్లం 1.వ రకం	వీ. 1.కి	1-4-0
కనగూరా	వీశ. 1.కి	3-3-0

ఇండ్లప్లాట్లు అమ్మకం

నెల్లూరులో రైలుకట్టకుతూర్పు రామమూర్తినగరకు ఉత్తరంవున్న హైదావి నాయుడువారి తోటలకు 64 ఇండ్లప్లాట్లు అమ్మబడును. రోడ్లు అమర్చియున్నవి. పట్టు పైన్నే వుంది. మంచి నీరు, అన్నివసతులు గలవు.

వివరములకు :: కోకా కృష్ణమూర్తి,
249, మారేడుపల్లి – సికిందరాబాద్ – (దక్కన్)

పెండ్లి పత్రికలు

★

మీకు ఎప్పుడూ లభించని క్రొత్త డిజైనులలో పెండ్లిపత్రికలు మావద్ద వున్నవి. అందమయిన పత్రికలు — ఆకర్షణీయమైన ముద్రణ - సమయానికి అందుబాటు - సరసమైన రేట్లు. ఒక్కసారి విచ్చేయండి.

★

జమీన్‌రైతు ప్రెస్

170, తిప్పరాజువారివీధి

నెల్లూరు.

ఫోను : 54

నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. No. 92 of 1953.

(1) మహబూబ్ జాని (2) మోసాసాహెబు షాకిర్ - ఒంగోలు - కావలితాలూకా.

—పిటీషనర్లు.

ఒంగోలు కాపురస్తుడు షేక్ అబ్దుల్ రహిమాన్ సాహెబు 23—5—1953 తేదీ చనిపోయినాడు. వారికి బర్మాషెల్ కంపెనీలో రావలసిన మొత్తం రు 16000/- లు పిటీషనర్లు తీసుకొనుటకు సక్సెసన్ సర్టిఫికేటు యిప్పించవలెనని పిటీషనర్లు పిటీషన్ దాఖలుచేసియున్నారు. ఇందుకు ఎవరికైనా ఆక్షేపణలువున్నయెడల 25—9—53 తేదీ పగలు 11 గం||కు పై కోర్టువారి యెదుట తెలుపుకోవలయును.

—ధరణికోట సుబ్రహ్మణ్యం, పిటీషనర్ల అడ్వొకేట్.

నూజివీడు యస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్‌లో

O. P. No. 820 of 1953.

సూళ్లూరుపేటడివిజన్ రాజాపాలెంకు సంబంధించి

రావూరు రంగనాథం —పిటీషనరు.

రావూరు లక్ష్మమ్మ —రెస్పాండెంటు.

పిటీషనరు తనకు రెస్పాండెంటువుంచిన ఆదాయం బట్టి రెస్పాండెంటు తాలూకు 1/32 భాగము అడ్వాన్సు కాంపెన్‌సేషన్ మొత్తము రు 129—10—6 లు పిటీషనరుకు యిప్పించవలసినదిగా దాఖలుచేసుకున్న పిటీషన్‌మీద నోటీసుకు 15—9—1953 తేదికి వాయిదా అయియున్నది గనుక ఆక్షేపణలున్న తెల్పుకోవలసినది.

—గుట్టం వెంకటసుబ్రహ్మణ్యం, అడ్వొకేటు - నెల్లూరు.

జమీన్‌రైతు చందా

సంవత్సరచందా	రూ. 6—8—0
అర్థసంవత్సరచందా	3—4—0
విడిప్రతి	0—2—0

పల్లెటూళ్ళు

తాటిపర్తి సేవాసంఘం

గ్రామ యువజన సేవాసంఘ సమావేశం వెలుగుర్ల సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన గత 29 తేది జరిగింది. గండికోట వెంకటరామయ్య, పల్లగొరు రామచంద్రారెడ్డి, ఆవురాతి రామచంద్రయ్య ప్రభృతులు గోదావరి వరదల బీభత్సం, ప్రజల కష్టగాథలనుగూర్చి వివరించిరి. వరదబాధితుల నిధిసేకరణకు సుబ్బారెడ్డి, బాలయ్య, బలరామయ్య, వరసయ్య, దస్తగిరి సాహెబ్ గార్లతో ఒక కమిటీ ఏర్పరచబడింది.

* * * —ఓ. వి.

పోతేగుంట కమిటీలు

గత 30 తేది గ్రామచావడివద్ద గున్నయ్యగారి అధ్యక్షతన జరిగినసభలో డాక్టరు టి. సుబ్బరావుగారు ప్రసంగించారు. ఫారెస్టులో తేకులను తెంపుకొనే అవకాశం కల్పించాలని, శిధిలస్థితిలోవున్న స్కూలు భవనాన్ని పునరుద్ధరించమని ప్రెసిడెంటుగారిని కోరుతూ తీర్మానించబడింది.

గ్రంథాలయాన్ని స్థాపించుటకు అద్దేపల్లి పెంచలరావు రూ 116, డాక్టరు సుబ్బారావు 100, బి. పెంచలనర్సారెడ్డిగారు 200 రూపాయల విరాళములను యిచ్చిరి. పెంచలరావుగారు అధ్యక్షులుగా, పెంచలనర్సారెడ్డి, కట్టా వీరరాఘవరెడ్డి, కళ్యాణం వెంకటశేషయ్య, మాలెల్ల ఆదినారాయణయ్య, కళ్యాణం గున్నయ్య, (కార్యదర్శి) గారలతో గ్రంథాలయ కమిటీ ఒకటి ఏర్పడింది.

ఎ. ఎల్. నారాయణ అధ్యక్షుడుగా, గున్నయ్య కార్యదర్శిగా రైతు సంఘంకూడా నిర్మాణమైంది. —ఓ. వి.

* * *

నాయుడుపేట మరణాలు

1 తేది హోమియోపతి డాక్టరు కనికట్ల వెంకటకృష్ణయ్య భార్య జన్నివల్ల మరణించినది. ఈ మరణవార్తను ఎప్పటికో పోయి వస్తుండిన వెంకటకృష్ణయ్య దారిలోవిని అచ్చటే పడిపోయి, వెంటనే మరణించాడు. ఇద్దరి దహన సంస్కారణలు ఒక్కసారే జరిగినవి. అతనివయస్సు 22 సంవత్సరాలు మాత్రమే. వీరికి వివాహమై ఒకసంవత్సరమైంది. ఒక ఆడశిశువు జనించి చనిపోయింది. వీరు ఆదర్శదంపతులు. ఎంతో అన్యోన్యంగా, ఎడబాటుఎరుగక వుండిరి. వీరి అకాల, ఆకస్మికమరణం గ్రామస్తులకు ఆశ్చర్యవిచారాలను కలిగించినవి.

* * * —రంగయ్య.

గుడ్లూరు సన్మానం

ఈస్టిర్నా డివిజన్యాక్షన్ స్పెక్టరు శ్రీ పిడూరు. కామేశ్వరరావుగారు బదిలీకాబడిన సందర్భములో గ్రామాధికారులు వారికి గత 31 తేదీ వీడ్కోలు సన్మానమును జరిపిరి. యిర్రాప్రగడ గ్రంథాలయావరణమున వి. గోపాలరావుగారి అధ్యక్షతన సన్మానసభజరిగింది. కూరపరాజు కోటయ్య, గుడ్లూరు శ్రీనివాసరావు ప్రభృతులు కామేశ్వరరావుగారి సౌజన్యాన్ని గూర్చి పొగడ్తలతో ప్రసంగించిరి. ఫలహారవిందు, ఛాయాగ్రహణానంతరం, పరస్పరాభి వందనములతో సన్మానసభ ముగిసింది. —ఓ. వి.

* * *

జలదంకి హరిజనోత్సవం

గత 30 తేది హరిజనదినోత్సవం శ్రీ యేనుగ పట్టాభిరామరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. జిల్లా సంక్షేమాధికారి శ్రీ మల్లిఖార్జునరావునాయుడు, కానిస్ట్రేటరు గోవిందరాజులునారాయణుడు గారలు శ్రద్ధతీసుకొని యీ ఉత్సవాన్ని ఏర్పాటుచేసిరి. వుదయం దేవాలయప్రవేశం జరిగింది. సాయంకాలం జరిగినసభలో కట్టయ్య ప్రభుత్వం వారి జనులకు చేస్తున్న సహాయాన్ని వివరించి, నెల్లూరు హరిజనహాస్టళ్లలో 300 మంది విద్యార్థులున్నారని నుడివిరి. శ్రీ ఇస్కా చెంచయ్య, డాక్టర్ రామలింగయ్య, శంకరరెడ్డి, యలమందారెడ్డి, సుందరరాజు, రామిరెడ్డి ప్రభృతులు హరిజనదిన ప్రాముఖ్యతనుగూర్చి, మహాత్ముని సందేశమునుగూర్చి వివరించిరి. మల్లిఖార్జునరావుగారు ప్రభుత్వకృషి వివరిస్తూ, హరిజనవాడలో వయోజన విద్యాకేంద్రాన్ని నిర్వహిస్తున్న సుందరరాజుగారిని అభినందించిరి. ఈ వుత్సవములో కావలి కళాశాలవిద్యార్థులుగూడా పాల్గొనిరి. రాత్రి తిప్పారెడ్డిసోదరుల సహపంక్తి భోజనంకూడ, మాంసాదులతో చక్కగా జరిగింది. —వసంతకుమార్.

కుల్లూరు రోడ్డు

ఎన్ని ప్రభుత్వాలు మారినా వాగ్దానాలు చేసి ఓట్లు పొందారేగాని, సోమశిలనుండి మా గ్రామానికి 3 ఫర్లాంగుల రోడ్డు వేయించినవారులేరు. హైస్కూలు, హాస్పిటలు స్థాపనకు కృషిచేసిన లక్కాకుల చెంచయ్యగారే దీనికి పూనుకొని గ్రామస్తుల స్వయంకృషితో రోడ్డు నిర్మాణమయ్యేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాము. — అంకే వీరరాఘవశెట్టి

పంచాంగం

గ్రహస్థితి

గురు అతిచార. శని దీప్తావస్థ, యోస్థితికలవ. సెప్టంబరు నెలలో రాజకీయములందు తీవ్రమైన సంఘటన, ప్రజాకల్లోలు, సర్వవిషయములు, వివమించలేగిన సూచనలున్నవి.

ఉత్తరకార్తె

సెప్టంబరు 13 తేది ఆదివారం పగలు 3 గంటలు నిముషాలు 26 లేదీవరకు ఉత్తరకార్తె, యీకార్తె మకర జలరాశిలో ప్రవేశించుటవల్ల 4 పాదములందు వర్షం కురియుటగల సూచనలు గలవు.

సెప్టంబరు తిధులు

12 శని	చవితి సా	6-32	గంటలవరకు.
	స్వాతిభ్రాంతి వినాయక చవితి.		
13 ఆది	పంచమి రా	7.44	గంటలవరకు.
	స్వాతి ఉ	6.34	గంటలవరకు.
14 సోమ	షష్ఠి రా	8.19	గంటలవరకు.
	విశాఖ వ	8.21	గంటలవరకు.
15 మంగళ	సప్తమి రా	9.26	గంటలవరకు.
	అనూరాధ వ	2.45	గంటలవరకు.
16 బుధ	అష్టమి రా	1 31	గంటలవరకు.
	జ్యేష్ఠ వ	10.43	గంటలవరకు.
17 గురు	నవమి రా	9.37	గంటలవరకు.
	మూల వ	11. 4	గంటలవరకు.
18 శుక్ర	దశమి రా	8.11	గంటలవరకు.
	పూర్వాషాఢ వ	11.11	గంటలవరకు.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

శ్రీ స్వీకారం

రష్యాలో రైతాంగం:

రచయిత: యల్. విజయరాజకుమార్. రష్యాలో రైతాంగం ఏవిధంగా విధ్వంసం చెయ్యబడిందీ, తద్వారా భారత రైతాంగం నేర్చుకోవలసిన గుణపాఠాలు యీగ్రంథంలో గ్రంథకర్త చక్కగా వివరించాడు. వెల రూ 0—3—0 దొరుకుచోటు: జ్యోతిప్రెస్, తెనాలి

* * *

సత్యాన్వేషణము:

రచయిత: శోభనరావు. ఇది నాస్తిక దృక్పథంతో వ్రాయబడిన నాటకము. సత్యము — సమానత, అసత్యము — అసమానత ఈ ద్వంద్వముల సంబంధమును ఈ నాటకము ప్రబోధిస్తుంది. మతముపేర సంఘంలో ప్రబలుతున్న మోసాలను బయటపెడుతుంది. ప్రకాశకులు:- నాస్తిక ప్రచురణాలయం, పడమట, విజయవాడ వెల రు 1—4—0 దొరుకుచోటు:- నాస్తిక ప్రచురణాలయం, పడమట విజయవాడ. ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ.

* * *

తప్పెవరిది?:

రచయిత: గోపరాజు రామారావు. ఇదొక దృశ్యనాటిక. వెల రు 0—8—0. దొరుకుచోటు: గోపీచంద్ల శేషమ్మ, సత్యనారాయణపురం, విజయవాడ.

* * *

రశ్మి:

రచన: పి. వి. రామవరపయ్య. గీతాసంపుటి దీనికేవారి యొక్కటులనుగూర్చి ఆవేదనతో రచయిత యీ గీతాలు వ్రాసినట్లుంది. 'రశ్మి' అనే దానికి బదులు వేరే టైటిల్ యిస్తే బాగుండేది. వెల: రు 0—6—0 ప్రచురణ: 'కేత' కార్యాలయం, నారాయణగూడ, హైదరాబాదు.

* * *

రామకృష్ణా మిషన్ రాయలసీమ క్షామనివారణకృషి నివేదిక:

1952—53 సంవత్సరాలలో రామకృష్ణా మిషన్‌వారు రాయలసీమలో చేసిన క్షామనివారణ కృషి యీరిపోర్టులో చక్కగావివరించారు.

* * *

మానసిక రోగాలచికిత్స:

రచన: డాక్టర్ ఎ. యస్. జాన్‌సన్. ఈ శకశతాబ్దంలో మద్రాసురాష్ట్రంలో ప్రభుత్వం మానసికరోగాల చికిత్సకు సంబంధించి చేసిన కృషి వివరింపబడినది. మద్రాసుప్రభుత్వం సమాచార అండ్ ప్రచారశాఖ డైరక్టరుచే ప్రచురించబడినది. దొరుకుచోటు: గవర్నమెంటు ప్రెస్, పబ్లికేషన్సు, మౌంటురోడ్, మద్రాస్.

* * *

సఫలజన్మ

డాక్టర్ జార్జివాషింగ్టన్ కార్వర్ జీవితచరిత్ర. రచయితలు: షెర్లిగ్రాహాం, జార్జి డి. లిప్స్‌కోంబ్. అనువాదం: వి. సదానంద్.

* * *

నూతన సోవియట్ సామ్రాజ్యం

గ్రంథకర్త: జె. డాలిన్.

* * *

పశ్చిమ యాత్రి

ఏ. బి. గథేర్ యొక్క 'కోపెన్' అను ఆంగ్ల నవలకు స్వేచ్ఛానువాదము. అనువాదం: జయగోపి. పై మూడు గ్రంథాలు యునైటెడ్ స్టేట్సు ఇన్ఫర్మేషన్ సర్వీసువారిచే ప్రచురించబడినవి. వెలలు తెలియవు. పై మూడు పుస్తకాలు దొరుకుచోటు: యునైటెడ్ స్టేట్సు ఇన్ఫర్మేషన్ సర్వీస్, మౌంట్ రోడ్డు, మద్రాసు.

మన సినీనటీనటుల ఏడ్పులు!

నర్గీస్‌కు రాజకపూర్ 'గ్లిజరిన్‌డ్రాప్' అట!

మానవుని కన్నీళ్లలో — "లైసోజైమ్" అనే ఏంటిసెప్టిక్ వుందని, అది చాలా శక్తివంతమైనదనీ, కొన్ని రకాలకు చెందిన "మైక్రోబ్స్"ని అది సులభంగా చంపివేస్తుందనీ — ఈమధ్య శాస్త్రజ్ఞులు చెప్తున్నారు. ఈ 'లైసోజైమ్' ఎంతటి శక్తివంతమైనదంటే — కన్నీళ్లను ఆరు మిలియన్ల పార్లు, జలజలరచినా, (నీటితో పలుచనచేసినా DILUTE) సూక్ష్మజీవులను ఇట్టే చంపగలదు. దీనినిబట్టి 'కన్నీరు' ఎంత శక్తివంతమైందో ఊహించుకోండి.

ప్రస్తుతం — చిత్రసీమలో బాక్సాఫీసు ఘనవిజయానికి 'కన్నీళ్లు' శక్తివంతమైన సాధనగా వుపయోగించబడుతున్నాయి. కన్నీళ్లు — కన్నీళ్ళని తెప్పిస్తాయి. అందువల్లే, చిత్రనిర్మాతలు తమ హీరోయిన్‌ని బాగా ఏడ్చి, ప్రేక్షకుల్ని సైతం ఏడ్పించాలని ప్రాధేయపడుతూంటారు. కథానాయికకి సానుభూతిపరంగా ప్రేక్షకుడు తానికలరే కార్చిన కన్నీటిని మరిచిపోతూ టిక్కెట్లు కొనుక్కుని మళ్లీమళ్లీ రావాలని చిత్రనిర్మాతలు కోంటూ వుంటారు. ఈవిధంగా కన్నీళ్ళు — చిత్రనిర్మాతలకి లాభాన్ని సంపాదించి పెడుతూంటాయి. ఒక్కొక్కప్పుడు కన్నీళ్ళు లాభాన్ని తెచ్చివ్వకపోతే నిర్మాతలే కొన్ని కన్నీళ్లను జలజలా రాలుస్తారు. ఎందుకంటే, కన్నీరు ప్రకృతిసిద్ధంగా క్రిమిహారకమైనటువంటిది ఈవిధంగానయినా ఈ ప్రబుద్ధుల కళ్ళల్లోను, ముక్కుల్లోను, నోటిలోనూ హానికరమైన సూక్ష్మజీవులుంటే చచ్చిపోతాయి. కనిపించని ఆశీర్వాదమై కన్నీరు ఇటూఅటూకూడా లాభం చేకూర్చిపోతుంది సంతోషించవలసిన విషయమేగా!

'కన్నీళ్ళు' అంటే హాలీవుడ్ నిర్మాతలకి ఎంతో అభిమానం; అదే కన్నీళ్ళంటే నే

చిత్రజగత్

— మల్లార్ —

నుకుంది! అందులోనూ అందమైన సహజమైన కన్నీళ్ళంటే — ఎంతయినా ఆ నిర్మాతలు ఖర్చుపెట్టడానికి, ముందూవెనకా చూడరు. కన్నీళ్ళలోనూ, నవ్వుల మేలుకొత్తదనానికి అందరూ ఎగబడతారుగా! సంవత్సరం పొడుగునా కన్నీళ్ళు ఎంతలాభాన్ని ఒంపుతాయో ఒక్కసారి ఊహించండి! అందుకే ఈ ఊహాలు లంగర్లు వియ్యవే. కొవా?

మగవాళ్లు కోరినప్పుడల్లా, ఆడది ఎక్కణ్నుంచి ఈ కన్నీళ్ళను తీసుకువచ్చి గుమ్మరిస్తుంది? చిత్రనిర్మాత ఆజ్ఞాపిస్తూ, అడిగితే — స్వచ్ఛంద కన్నీటి ప్రవాహాలు ఎలా వుద్భవిస్తాయి. ఇదే తమాషా!

చూడండి. జాన్ క్రాఫోర్డ్ నేను చాలా మంది విశేషుంటాను. రావలసినప్పుడు ఒక్కసారి నిలిపించిచేసేవాలు ఆమెకళ్ళు ఇట్టే చెమ్మగిల్లుతాయి. "ఇరీన్ డన్నీ" మరో చిత్రమైననటి. "నేను ఏడుస్తున్నాను. నేను ఏడుస్తున్నాను" అని అయిదారుపార్లు అంటూనే ఆమె కన్నీటి ప్రవాహాన్ని పుట్టించేస్తుంది. జాన్ ఫొంటెయిన్ అనే మరోతార, తనవితాను ఒక్కసారి-కొట్టుకుంటేసరి. ఆమెకళ్లల్లోంచి ముత్యాల్లాంటి బాష్పాలు రాల్లడం మొదలుపెడతాయి. "జీన్ టియర్నీ" అనేతార కన్నీళ్లకోసం, దర్శకుడు రోజురోజంతా పడి కాపులు కాయాల్సి వస్తోంది.

కెరోల్ లేంబర్ట్ — సహజంగానూ ముచ్చటగానూ ఎప్పుడు కావలిస్తే అప్పుడే ఏడ్వగలిగేది. ఈమె తొలిసారి "ఫ్లారెన్స్ నైటింగేల్" అనే నటుణ్ణి చూచినప్పుడు గంటకిపైగా ఏడుస్తూ వున్నది. ఎందుకంటే తనూ అతనూ పెళ్ళి చేసుకుంటే అతనేమైపోతాడూ అన్న బాధతో. ఫ్లారెన్స్ నైటింగేల్ ఏమీ అయిపోలేదుగానీ, పెళ్ళి అయింతర్వాత కెరోల్ లేంబర్ట్ మాత్రం చనిపోయింది. రోసలిన్ రస్సెల్ అనేతార — దర్శకుడు ఏడవమన్నప్పుడల్లా ఏడుస్తుంది. ఫేసెని అఫ్, ఆన్ చేసినట్లు — ఆమె కన్నీళ్లని తెప్పించగలదు, ఆపివెయ్యగలదు. రోజుకి 17 పార్లన్నా ఆమె ఇట్టే ఏడ్చేస్తుంది.

మన భారతీయ చిత్రాల్లోమాత్రం "కన్నీరు" కృత్రిమంగానే కనిపిస్తుంది. ఒక్కొక్కళ్లలో గ్లిజరిన్ వెయ్యడంద్వారా రాలబట్టగలిగిన కన్నీరు ఏదో కృత్రిమ ద్రవపదార్థంలాగే కనిపించడంతో సందేహం ఏముంటుంది? చాలామంది మన హీరోయిన్‌లకి కళ్లతో ఏమిచెయ్యవచ్చో నిజానికి తెలియదు. కళ్ళు కన్నీళ్లు కార్చడానికి వుపయుక్తమవుతాయని, "గ్లిజరిన్ చుక్కలు" కడిమొండించేదాకా చాలామంది నటీమణులకి తెలియనే తెలియదు. మెదడుకీ, హృదయానికీ పని కల్పించకుండానే, వుద్భవిస్తున్న ఈ గ్లిజరిన్ కన్నీళ్ళని, యంత్రాల్లా మన నటీమణులు ప్రదర్శింపజేస్తారు!!

రాజ్ కపూర్ సెట్స్‌మీద లేకపోతే, నర్గీస్ చేత ఏడ్పించటం చాలా కష్టంఅట. మరోమాటలో చెప్పాలంటే — రాజ్ కపూర్, నర్గీస్‌కి "గ్లిజరిన్ డ్రాప్" అన్నమాట! సులోచన, పద్మినీ మొదలైన పాతకాలపు ఆక్ట్రెస్‌లు గ్లిజరిన్ లేకుండా, ఎంతో సహజంగా కన్నీటిని కార్చగలిగేవారట. కంట్రాక్ట్‌లో ఎన్ని కన్నీళ్ళు కారిపోవాలని ఉందో, అన్నిటినీ కురిపించి, మరి ఆర్చి ఇచ్చినా, మరొక్క కన్నీటిబొట్టుని ఎక్కువ కార్చని ప్రతిభ ఒక్క మధుబాలకే వుందని చాలామంది అభిప్రాయం!

ఇహ — మన తెలుగుఫిలిం నటీనటులలో ఆడవాళ్లూ మగవాళ్లూకూడా సమానంగానే ఏడుస్తారు. ఇందులో భట్టుమూర్తిలా 'భోరున' ఏడ్చేవాళ్లూ, ముక్కుతిమ్మనలా ముద్దుముద్దుగా ఏడ్చేవాళ్లూ లేకపోలేదు.

కన్నాంబ గ్లిజరిన్ అవసరం లేకుండా సహజంగా ఏడుస్తుందట! శాంతకుమారి కళ్లల్లో గ్లిజరిన్ డ్రాప్స్ వదేటప్పటికి ఎక్కడలేని దుఃఖమూ పొంగిపొరలి భోరున ఏడ్చేస్తుందట. కాంచనమాల మూడ్సులోకివెళ్లి చాలా ముద్దుముద్దుగా ఏడ్చేదట. చంటిపిల్లాడి ఏడ్పునిచ్చే లక్ష్మీరాజ్యం సహజంగానే కన్నీళ్లు కారుస్తుందట. జూనియర్ శ్రీరంజని గ్లిజరిన్ కన్నీళ్లు గొంతు కావని, కంటినిల్ల అంకొయ్యలయిపోవడం జరుగుతోంటుందట? భానుమతి ఏడవాలని అనుకోని కెమెరాలోకి చూస్తే చాలట, కన్నీరు ముత్యముల్లా ఒకటితర్వాత ఒకటి జారతాయట! కృష్ణవేణి కళ్లలో ఎక్కువగా గ్లిజరిన్ పోస్తేనేగాని, కళ్లల్లోంచి నీళ్ళురావట! జానకి చెవులో విషాదకరమైన ఒక్క సన్నివేశం చదివేచాలు! ఆ వేగంగుండె కన్నీటిని వర్షిస్తుంది. కొంచం కోపంగా మాట్లాడితేగా, వెక్కిళ్లా గిరిజా కృష్ణకుమారి సలలితేత్రి అవుతుందిట.

మాకొరా. ఏడ్పు ఎన్నివిధాల ఈ స్త్రీలలో అవతరిస్తుందో!

ఏడ్పువల్ల సాధించలేనిది ఏదీలేదేమో! అందులోనూ అందమైన మత్స్యకంటి కన్నీటికి దీటువుండని ఈ ఇలలోనే లేదేమో!

అందుకే — నిర్మాతలు "ఫ్లోయిన్"ని పెట్టడానికి ఎక్కువ అవస్థపడతారనుకుంటాను.

["జాదూ"కి క్షమాపణలతో]

ప్రశ్నోత్తరావళి

అన్నిప్రశ్నలు సినీఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యర్‌రోడ్డు మద్రాసు 17. అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను. —సం, జ. రై.

★ ★ ★ ★ ★

యం. వెంకటరెడ్డి　　　నెల్లూరు

ప్ర: అందమైనకళ్లుగల తెలుగు తార ఎవరండీ?

జ: గతంలో కాంచనమాల.

* * *

ప్ర: చక్కగా నవ్వగల తెలుగునటి?

జ: 'నవ్వు నాలుగువిధాలచేటు' అని తెలుగు సామెత అందుకే మనటీమణులు చక్కగా నవ్వడం ఎందుకు కలుగుతుందో అని!

* * *

వి. జి. కృష్ణ　　　గూడూరు

ప్ర: బార్జి బెర్నార్డ్‌షా గ్రంథాల్ని చిత్రాలుగా తీశారుకదా. రవీంద్రనాధ్‌టాగూరు రచనల్ని ఇంగ్లీషుభాషలో తీస్తేమంచి అంతర్జాతీయఖ్యాతి. దబ్బ్యాతిస్తుంది. మన వాళ్లు ఎందుకు ప్రయత్నించకూడదూ?

జ: ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందట్లుంది!

* * *

ప్ర: శృంగారభట్టుల్ని కొంచమైనా సహజంగా నటించగల తెలుగుతారలు వున్నారా?

జ: లేకేం! జానకి, జి. వరలక్ష్మి వున్నారు.

* * *

ఎ. వెంకటరాముడు　　　గూడూరు

ప్ర: ఇండియాలోఅధ్యక్షుడిగా ఏ ఫిలింస్టార్‌లో అధ్యక్షతకొస్తూ ఎన్నికయితే ఏమవుతుందండీ?

జ: ఆగ్రక పాలనచేసింది చరిత్రని లిఖించే పుస్తకం వస్తుంది!

ప్ర: మనచిత్రపరిశ్రమలు నా నా టీకి ఏగారి పోవడానికి కారణం?

జ: చిత్రసీమలో వున్న బాధ్యతాయుతవ్యక్తుల 'బురద్రలు' అంత తెలివైనవన్నమాట!

* * *

యస్. వి. జి. రెడ్డి　　　నెల్లూరు

ప్ర: కాలిబేని సూర్యవతి రాణి రాపూ, నటుడు యన్. టి. రామారావూ, రచయిత అని సెట్టి సుబ్బారావూ — మొదలైన ఈ ప్రముఖులు అభ్యుదయవాదులని పత్రికల్లోదా! 'పిచ్చిపుల్లయ్య'లో వీరుచూపించిన 'అభ్యుదయం' ఏదండీ?

జ: చేతిలేరకాయని సెయ్యని సహించగలవా?

* * *

ప్ర: రాజ్‌కపూర్ నర్గీస్‌లులా పేరుకెక్కిన జంట మనలో ఎందుకులేదండీ?

జ: ఎందుకుండాలీ?

* * *

ప్ర: సెతూరి జమీందారిగారి 'పేరుపాశం' గురించి వ్రాయరేం?

జ: ఏంవ్రాయను? జమీందారులదంతా పెద్ద రొజెత్తు! ఇంతకంటే ఎక్కువ వ్రాయడం అనవసరమేమో!

* * *

పి. యస్. యం. తిలక్　　　మెద్రాస్

ప్ర: పౌరాణిక చిత్రాల్ని తీస్తే పెట్టిన డబ్బు కన్నా నష్టంరాదుకదాండీ?

జ: రాతియుగపు మనుషులు మనుషులైపోతే, జీవిత విధానం తేలికయిపోతుందని కరుణమనయ్యేవారు!

ప్రభాతప్రెస్-నెల్లూరు

పెళ్లిపత్రికలు
అన్ని రకముల అచ్చుపనులు
అందముగా చేయబడును.

నెల్లూరు సబ్ కోర్టులో

O. S. No. 116 of 1953.

పెనుబర్తి వెంకయ్య　...　—వాది.

(1) మాడేగుంట అన్నమ్మవగైరా — ప్రతివాదులు.

4-వ ప్రతివాది అయిన బండి సుబ్బరామిరెడ్డి గారికి: -వాది నీ వగైరాలమీద పంపకంవగైరా పరిహారములకు తెచ్చిన దావాలోనున్నూ, యీ దావాలోని I. A. 370/53 ను పిటీషనుమీద నున్నూ, నీకు నోటీసునిమిత్తం 18—9—53 తేదికి వాయిదా వేయబడియున్నది. గనుక సదరు తేదీన పగలు 10 గంll లకు పైకోర్టుకు నీవు హాజరై నీవు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును.

—ఆర్. వి. కృష్ణమూర్తి - వాదిఅడ్వకేట్.

పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)

(Trade Mark No 154754)

మామందు అమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధినుండి మిమ్ములవిముక్తి చేస్తుంది దిగులుపడవలదు. వారంమందు రు 7 లు.

బొమ్మా జితేంద్రి

(బొమ్మా కేశవులు కుమారులు) నెల్లూరు.

కుష్టు — బొల్లి

వగైరా మేహమచ్చలు — సెగ — సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

వ్యాకులాకు ఉచితం.

జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]

"ఆర్యౌషధాలయము"

గోపాలపురం :: తూర్పుగోదావరి.

గనోక్వేల్

అన్ని సెగలకు గంటలలోగుణము

ఈశ్వరఫార్మసీ రాజమండ్రి

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు గాను సీలు వేసిన టెండర్లు 19-9-1953 తేది సాయంకాలం 4 గంటలవరకు కావలి పంచాయితీ ఆఫీసులో తీసుకోబడును. ప్రతి టెండరుతో కూడా డిపాజిట్టు కట్టినట్లు రసీదు గాని, చలానా గాని జతపరచి పంపవలయును.

ఈ దిగువ చూపిన వివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలములో తెల్సుకోవచ్చును. టెండర్లు 19-9-1953 తేది సాయంకాలం 5 గంటలకు తెరువబడును.

	పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు కట్టవలసిన మొత్తం
(1)	అవులవారివీధికి రాతి రోడ్డు వేయుట.	1800/-	90/-
(2)	దగ్గులవారిగొందికి రాతిరోడ్డు వేయుట	960/-	50/-
(3)	సర్వాబొట్లవారివీధికి రాతిరోడ్డు వేయుట	2400/-	120/-
(4)	విశ్వనాథవారివీధికి రాతి రోడ్డు వేయుట	2200/-	110/-
(5)	సర్దార్ ఖాన్ వీధికి రాతిరోడ్డు వేయుట	1850/-	95/-
(6)	వెంకటసుబ్బారెడ్డివీధికి రాతిరోడ్డు వేయుట	1600/-	80/-

—యన్. వెంకటసుబ్బారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ఆఫీసర్.
కావలి పంచాయితీఆఫీసు, 5-9-53.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

S. C. 202 of 1953.

శేశెట్టి గోపాలరాజు —వాది.
పుష్పాల వెంకటసుబ్బయ్య, షాకిర్ సెల్లారు —ప్రతివాది

ఈ సెంబరువాది ప్రామిసోటునుబట్టి మీమీద దావా చేయగా సదరు దావాలోని నోటీసు నిమిత్తం పబ్లికేషన్ నిమిత్తం 3-10-1953 తేదీ అయివున్నది గనుక మీరుగల అక్షేపణలు కోర్టుకు హాజరై తెలియపరచుకోవలెను.

— మంతెన సుబ్బరాజు - వాదిఅడ్వకేట్.

బ్రాహ్మణక్రాక పంచాయితీ కోర్టులో

సివిలు నె 2/1953 దు.

పువ్వాడ వెంకయ్య - అగ్రహారం —వాది.
పాదవాల రామయ్య - అగ్రహారం—ప్రతివాది

వాది ప్రతివాదిమీద ఈ కోర్టులో 95-3-0 లకు దావా తెచ్చియున్నాడు విచారణ నిమిత్తము 26-9-1953 తేదీకి వాయిదా వేయబడియున్నది గాన అక్షేపణవున్నయెడల హాజరై సంజాయిషీ చెప్పుకోవలెను.

—పందెరు వరదారెడ్డి - ప్రెసిడెంటు.

పెదకొండూరు పంచాయితీకోర్టులో

1953 సం॥ నెం 14 దు.

పాగా సుబ్బారెడ్డి —వాది.
1. పాధు చినమాలకొండయ్య, 2. పాధు పెదమాలకొండయ్య —ప్రతివాదులు.

వాదికి ప్రతివాదులవల్ల రావలసిన ప్రామిసరీ నోటుబాకిని రాబట్టుకొనుటకు దావాచేసి యున్నారు. 1.2 ప్రతివాదులు 21-9-53 తేదిన హాజరై అక్షేపణలను తెలుపుకోవలెను.

—పర్వేని శేషయ్యనాయుడు, ప్రెసిడెంటు.

యోగ రత్నాకరము

ఆయుర్వారోగ్యముల కోరువారందరు చదువదగినది వ్రాతను - ద్వితీయసంపుటము రు 13 లు. ఖర్చులు ప్రత్యేకము.

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
దండువారివీధి - నెల్లూరు.

★ వరద బాధితులకు సహాయం ★

[4-వ పేజీ కొరవ]

భారత్ మైకా ఎక్స్‌పోర్ట్సు 50; హిందుస్థాన్ మైకా కస్టమున్ 50; ఇండియన్ ప్రొడ్యూస్ సప్లయి కంపెనీ 50; పి. హరిప్ప 50; పి. దశరథరామిరెడ్డి 50; పి. వెంకటరామయ్య 30; యం. సుందరరామిరెడ్డి 25; ఈదగాలి పట్టాభిరామిరెడ్డి 25; పి. కృష్ణారెడ్డి 25; పి. పోలారెడ్డి 25; ఎన్. సుబ్బరామయ్య 25; కె. శ్రీనివాసులునాయుడు 25; కె. రఘురామయ్య 25; కుంజాల మైకా కస్టమున్ 20; వి. బలరామిరెడ్డి 20; వి. శంకరరెడ్డి 20; యస్. రామారావు 10; అబ్దుల్ హాషిం 10; ఎన్. బలరామయ్య 5.

మొత్తం రూ 5004-0-0 లు

కృష్ణా మైనింగ్ కంపెనీ

ఏ. సి. సుబ్రహ్మణ్యం 30; కరణం రామమూర్తి 25; మ. దె. నరసింహం 19; మల్లి చిన్నయ్య 15; గోగినేని సుబ్బారావు 13; వి. రాజగోపాల్ రావు 10; వెలగూరు సుబ్బయ్య 9; గోగినేని బసవయ్య 7; షేక్ హుస్సేన్ సాహెబ్ 7.

మొత్తం రూ 135-0-0 లు

షా మైకా కంపెని

కె. హరిప్రసాదరావు 116; యస్. వాసుదేవన్ 45; యం. వీరరాఘవయ్య 30; షేక్ గౌస్ మొహిద్దీన్ 30; గోపాలరావు 24; జాఫర్ 23; యం. వెంకటేశ్వరరావు 21; శంకర విధి వి శ్వా ల్ 21; మునుస్వామినాయుడు 19; ఎన్. వి. ఆశీర్వాదం 18; హా రి రా వ్ 18; రా ధా కృ ష్ణ మూ ర్తి 17; యస్. ఖాదర్ హుస్సేన్ 17; టి. శివయ్య 16; అన్నదానం రామయ్య 15; వల్లెపు పిచ్చయ్య 15; చల్లా పాపయ్య 14; యం. తాతాభాయ్ 14; మల్లి వెంకటయ్య 13; సి. హెచ్. శేషగిరిరావు 12; జి. శ్రీకృష్ణయ్య 12; వెంకటేశ్వరరావు 12; ఏ. యం. నిజాముద్ 12; అరవ వెంకటయ్య 12; కె. వెం క టే శ్వ ర రావు 12; యం. ఖాజా మొహిద్దీన్ 12; యస్. కృష్ణమూర్తి 11; యస్. గౌస్ మొహిద్దీన్ 10; యస్. కా శీ షా 9; మట్టెం రామయ్య 9; కొత్త వీరాస్వామి 7; తునమాల వెంకయ్య 7; సూ రా ల క్ష్మీ న రాసయ్య 7; సి. కందస్వామి 6; దానం జాన్ 2; మల్లారపు పోలయ్య 1; మైకాకూలీల వద్ద నుండి వసూలు 72-5-9

మొత్తం రూ 711-5-9 లు

పల్లెమిట్ట మైకా

వి. యన్. రాధ 100; కె. భాస్కరరావు 25; యస్. ప్రహ్లాదరావు 25; జి. కుప్పుస్వామినాయుడు 22; కె. యువరాజు 15; యం. వి. కృష్ణయ్య 15; కె. వెంకటేశ్వర్లు 12; సి. హెచ్. వెంకటయ్య 10; సి. నల్లయ్య 10; టి. వి. రాఘవయ్య 10; జి. పద్దయ్య 10; యం. దశరథరామయ్య 10; టి. ఏ. పద్మనాభరావు 10; ఏ. రామదాస్ 10; కె. రామకృష్ణయ్య 8; యస్. అం క య్య 8; జి. వి. రంగయ్య 8; కె. రామస్వామి 7; ఇ. గురుదాస్ 7; యం. కొండయ్య 4; ఏ. చెంచు 4; మైకా కూలీలనుండి 100-13-0.

మొత్తం రూ 430-13-0 లు

గోగినేనిపురం మైకాఫ్యాక్టరీ

పి. సుబ్బరావు 22-8-0; మగు వరంజవరాలు 22-8-0; వి. కూర్మారావు 22-8-0; కజ్జా రామమోహనరావు 15; టి. నాగభూషణం 15; షేక్ రసూల్ 15; కె. రామారావు 12; కె. మధుసూదనరావు 12; గోగినేని గోపాలరావు 11; కె. కోటయ్య 8; షేక్ బాషా 8; జమ్ముల సురవయ్య 5; టి. రాధాకృష్ణయ్య 5; మల్లి కోటయ్య 5; షేక్ అబ్దుల్ రహిమాన్ 5; దాసినేని సుబ్బయ్య 3; కోట సుబ్బయ్య 3; మన్నావపు సుబ్బయ్య 2; లేబర్ నుండి 81.

మొత్తం రూ 271-8-0 లు

మోహన్ మైకా ఎక్స్‌పోర్ట్సు

దంతులూరి దశరథరామయ్య ఎం.ఎల్.ఏ. 200; డి నారాయణరావు 25; లక్ష్మీధర్ ప్రిహ్మా 25; జి శివరామకృష్ణయ్య 12; పి. వెంకటసుబ్బయ్య 10; యస్. వెంకటరెడ్డి 10; టి. గరుడాచలం 8; లేబర్ 242-0-0.

మొత్తం రూ 532—0—0 లు

అన్నీ కలసి మొత్తం రూ 7084 10-9 వసూలయినవి

• • •

స్వయంసేవక సంఘంవారు కోవూరులోను, కావలిలోను గోదావరి వరదబాధితుల సహాయార్థమై ధనము, ధాన్యం గుడ్డల రూపాన విరాళాలు సేకరించిపంపారు. దాచిపర్ల గ్రామస్థులు విరాళాలు సేకరించిపంపారు. వారు సేకరించిన మొత్తములనుమాత్రము ఈ క్రింద తెలుపుతున్నాము—

కోవూరు స్వయంసేవక సంఘంద్వారా	రు 775-9-0
కావలి స్వయం సేవకులు ధనరూపముగా	419-8-0
ధాన్యం 18 తూములు 22 మానికలు	
బియ్యం 85 శేర్లు	
గుడ్డలు 60 దుస్తులు	
దాచిపర్ల గ్రామస్థుల విరాళం	రు 108-0-0

విజయవాడ సమావేశం

[3 వ పేజీకొరవ]

నాయకత్వం అవలంభించే అభివృద్ధి నిరోధక వైఖరిలో తమకు భాగమున్నదనే చెడ్డ పేరు వస్తున్నదని, ఈ విషయాలన్నిటిని పునరాలోచించి, అవసరమైన చర్యలు తీసుకొనుటకు రంగాగారికధికారమివ్వబడింది. ఈ తీర్మానం చేయుటకు కారణం, తాము సంజీవరెడ్డిగారి నాయకత్వాన్ని ఏ పరిస్థితుల్లోగూడా బలపరచము అని బలపార్లు ప్రకటించినా, కాంగ్రెస్‌లో దాన్ని స్పష్టంచేయుటకు ఆయన ఆ వ్యక్తిత్వాన్ని వ్యతిరేకించినా, లోక్‌పార్టీ సభ్యుల బలాన్ని ఆయన వుపయోగించుకోడానికి అవకాశం లేకుండాచేయుటకు ఈ తీర్మానం ఉపయోగిస్తుంది.

మద్రాసునుండి ఆంధ్ర వేరవుతున్నది కాబట్టి, తమ పార్టీలోని ఇద్దరు సభ్యులు (మునిరెడ్డి, గంగప్ప) పశ్చిమ మద్రాసురాష్ట్రం, మైసూరు శాసనసభలకు చెందుతున్నారు కాబట్టి, తక్కినవారితో శాసనసభ లోక్‌పార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకొని, ప్రభుత్వానికి తెలియజేయవలసిన అవసరమున్నది కాబట్టి, లచ్చన్నగారు లీడరుగా, నీలకొండ రామారావుగారు కార్యదర్శిగా, గంగయ్యనాయుడుగారు విప్‌గా ఎన్నుకోబడ్డారు

గోదావరి వరద బాధితులపట్ల తమ సానుభూతి తెలియజేస్తూ, వరదబాధితులకు శ్రీ నీలకొండ రామారావుగారు చేసిన అఖండసేవను అభినందించారు. సకాలంలో సహాయంచేసిన రాజాజీ ప్రభుత్వానికి కృతజ్ఞత తెల్పుతూ, వరదబాధితులకు తిండి, గుడ్డ, గృహనిర్మాణ పరికరాలు, బుణాలు, ఋణ లోనాలు ఇప్పించాలని కోరారు.

జర్మనీ ఎన్నికలు

(4 వ పేజి కొరవ)

మాత్రమే నిలబడగలిగినవి. చిల్లరపార్టీలన్నీ తుడుచుకుపెట్టుకు పోయినవి. కమ్యూనిస్టుపార్టీ దాదాపు అంతరించి పోయినట్లే. అలాగే నాజీ జర్మన్ రీచ్‌పార్టీ, బవేరియన్ పార్టీ, ఆల్ జర్మన్ పీపుల్సుపార్టీ పూర్తి అపజయం పొందినవి. ఈ ఎన్నికలలో అడినాయర్ పార్టీ అయిన క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీకి ప్రబ్రహ్మాండమైన విజయం చేకూరింది. బండెస్టాగ్‌లోని 487 స్థానాల్లోను క్రిస్టియన్ డెమొక్రాట్సు 244 స్థానాలు గెలుపొందారు. అంటే ఒక్కస్థానం మెజారిటీ కలిగియున్నారన్నమాట సోషల్ డెమొక్రాట్సు 150 స్థానాలు, ఫ్రీ డెమొక్రాట్సు 48 స్థానాలు, జర్మన్ పార్టీ 15, రెఫ్యూజీ బ్లాక్ 27, సెంటర్ పార్టీ 3, (మొత్తం 487) చిల్లరపార్టీలు తుడుచుకు పెట్టుకొని పోవడం, వాటి స్థానాలన్నీ క్రిస్టియన్ డెమొక్రాట్సు గెలుపొందడం జరిగింది.

మిశ్రమ ప్రభుత్వం

క్రిస్టియన్ డెమొక్రాటులకు బండెస్టాగ్‌లో ఒక్కసీటు మాత్రమే మెజారిటీ యున్నందున, అడినాయర్ తనంతటతానే ప్రభుత్వాన్నేర్పరచ లేడు. ఇతర పార్టీలతోకలిసి మిశ్రమ మంత్రివర్గం ఏర్పరచవలసియుంది. సోషలిస్టులు మాత్రం ప్రతిపక్షంలో వుంటారు. జర్మనీలో పశ్చిమ ప్రభుత్వం ఏలాగూ తప్పదు. కాని పశ్చిమజర్మనీ స్థితి స్థిరపడినా, ఇటలీలాంటి ఎంతో మెరుగు.

ఎన్నికపరిణామ ప్రాముఖ్యం

యూరపులో జర్మనీ భవిష్యత్తే అతి ప్రధాన సమస్యగా మిగిలివుంది. పశ్చిమ రాజ్యాలు, రష్యాలమధ్య జర్మనీసమస్యతీగాడాగా యుండి అపరిష్కృతంగానే మిగిలివుంది. అడినాయర్‌కు ఎన్నికలలో విజయం లభించుటతో ఆ స్థితి మరింత దృఢరూపం దాల్చింది. జర్మనీ ఏకీకరణ, నిరాయుధీకరణసమస్యలు వెనుకబడినట్లే. అడినాయర్ అమెరికన్ల అనుచరుడు. యూరపు సమష్టి రక్షణసంఘంలో పాత్రవహించి, సైనికబలం చేకూర్చుకొని రష్యాతో యుద్ధానికి పురోగమించాలంటాడు అడినాయర్. జర్మనీ విభజన అలాగే వుండిపోతుంది. యూరపులో ప్రచ్ఛన్నయుద్ధం కొనసాగి యుద్ధవాతావరణం అలాగే వుండిపోతుంది. శాంతి అవకాశాలు సన్నగిలిపోయినట్లే. ఇకమీదట జర్మనీసమస్యా పరిష్కారంపైనే యూరపు భవిష్యత్తు, ప్రపంచ భవిష్యత్తు ఆధారపడియున్నవి.

గ్రంథాలయ మహాసభ

గ్రామ పంచాయితీల ఖర్చుతో ప్రతినిధులు పాల్గొనవచ్చు

ఈ నెల 18, 19, 20 తేదులలో జనగామ (హైదరాబాద్)లో జరుగు రాష్ట్ర గ్రంథాలయ మహాసభకు మద్రాసు రాష్ట్రంలోని పంచాయితీలు, జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు, సహకారసంఘాలు ప్రతినిధులను పంపుటకు వారిఖర్చులను ఆయాసంస్థలు భరించవచ్చు. కావున అన్ని సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మహాసభలకు రావాలని కోరుచున్నాను. — పాతూరు నాగభూషణం

చెన్నూరు పూర్తి ఇనాం గ్రామమని తీర్పు
యిస్తూ మక్తా దావాను కొట్టివేయుట

బుచ్చిరెడ్డిపాలెం కోదండరామస్వామి దేవస్థానానికి చెందిన చెన్నూరు గ్రామం 1908 ఎస్టేటుల్యాండు యాక్టుక్రింద వ్యవహరిస్తూ శిస్తు దావాలు రెంటుకోర్టుద్వారానే పరిష్కరింపబడుతుండెను. శిస్తు తగ్గింపు చట్టం ఈ గ్రామానికికూడ అమలు జరుపగా అట్లా అమలు జరుపకూడదని, యీ గ్రామం ఎస్టేటు కాదని వాదించిరి. సెటిల్‌మెంటు ఆఫీసరుమాత్రం ఎస్టేటు కాదని తీర్మానించిరి. దేవస్థాన ధర్మకర్త శ్రీ దొడ్ల బలరామరెడ్డిగారు యీ తీర్పు ఆధారం చేసికొని శిస్తు తగ్గింపు చట్టం అమలు జరుగకూడదని హైకోర్టులో 'రిట్' వేసిరి. ఆ రిట్ విచారించి కొట్టివేసిరి. 400 మంది రైతులమీద మక్తాలకు సివిలుకోర్టులో దావాలు వేసిరి. సబ్‌జడ్జి శ్రీ వెంకటేశ్వరరావుగారు విచారించి యీ గ్రామం పూర్తి యినాం గ్రామమనిన్నీ 1908 ఎస్టేటులాండు యాక్టుక్రింద అన్వయింపబడుతుందని కావున శిస్తులకు యీ కోర్టులో దావా వేయుటకు వీలులేదని 400 కేసులు కొట్టివేసిరి.

కాలం ముందుకు నడుస్తుంటే కోదండరామస్వామి వెనక్కు నడుస్తున్నాడు. అసలు జమీన్‌దారీ ఇనాం గ్రామాలే ప్రభుత్వం స్వాధీనపెట్టుకొని మధ్య దళారీలను తొలగిస్తుంటే అనాదిగా శిస్తులు రెంటుకోర్టుద్వారా పరిష్కరింపబడుతుంటే అన్ని ఎస్టేటు ఇనాం గ్రామాల్లో శిస్తు తగ్గింపు చట్టం అమలుజరిపి శిస్తులు తగ్గిస్తుంటే కోదండరామస్వామిమాత్రం దొడ్లవారి అండ చూచుకొని శిస్తు తగ్గకూడదని రైతులిచ్చేది శిస్తుగాదు - మక్తా అని దావాలు వేసి రైతుల దుంపతెంచడం ఎంత న్యాయంగా వున్నదో లోకం గమనించండి.

ఈ కేసులలో రైతుల తరఫున వక్కలగడ్డ విశ్వనాథరావు, పులికండ్ల ఆదినారాయణమూర్తి, ఆర్. గోవిందరావుగారలు వాదించిరి. కోదండరామస్వామివారి తరఫున శేషాచారి, టి. వి. శివరామయ్యపంతులు, యస్. పురుషోత్తమరావు పంతులుగారలు వాదించిరి.

—యా. వి.

::: చిన్న చూపు :::

(2వ పేజి తరువాయి)

మెల్లెక్కి వైపోయ్యాడు. అతని ముఖంలో ఏదో అందరిని ఏడిపించే దైన్యంతో కూడుకున్న ఆలోచన తెరలు తెరలుగా కదలి చెమ్మగిల్లిన ఆ వాతావరణంలో — చెదరిపోలేక కదలుతున్నాయి — స్నేహితునిగ్గూడా ఒక విధమైన జాలికలిగింది.

'ఏమిటలాగున్నావు యీరోజు'

'ఏమో...'

'అంటే'—

'ఏమీలేదు'

'నీ మనస్సు యిక్కడున్నట్టులేదు. ఆఫీసు కేమైనా తిట్టాడా! చెప్పవేం?'

'లేదు... చెప్పమంటావా?'

'చెప్పు!'

'మనపూర్లో భిక్షుక సమస్య ఎక్కువైంది'

'మనపూర్లోనా ఏమిటి - దేశమంతావుంది యీ సమస్య'

'కాని యీ సమస్య మన ప్రభుత్వము మానవ ప్రతినిధులలో వున్నట్టులేదు...'

'లేదని యీ నాడు తెలుసుకున్నా నన్న మాట. అయినా ఆఫీసు కాగితాలతో యిరవై నాలుగు గంటలూ బల్లదగ్గర కూర్చొని గుమాస్తా గాడికి యీరోజు యింతపెద్ద రాజకీయ సమస్య - మెదడులో ఎలా దూరగలిగిందో!'

'కాఫీ తాగిపదరాదూరా? - ఆ జీవితాలను చూచి అశాంతి-ఆవేదనావూచి, గుండెస్తంభించి పోయింది. దారివ నడచి వస్తూవుంటే - ఒక పంతు ముసలి తిండిలేక చస్తున్నానని వాపోయాడు. 'యీ వెధవ బ్రతుకు ఎందుకు బ్రతుకుతున్నావురా చావకుండా' అనిపించింది నాకు- కాని అతని బ్రతుకుని అసహ్యించుకొని నాలాంటి ఆలోచనే ఎప్పుడూ తనలో కలగలేదట. "ఎలా బ్రతుకలేకపోతాము" అన్నే పట్టుదలతో తిండి, బట్టా, గొంగ, గోడీ లేకున్నా బ్రతుకుతున్నాడట

'ఎవడిని ఉద్ధరించడానికి బ్రతుకుతున్నాడో అడగలేకపోయ్యావు... దరిద్రపు మూక!'

'యీ ధనికమూక బ్రతికి ఎవ్వర్ని ఉద్ధరిస్తూవుంది,... అంతేవాళ్ళు!'—

'ఏమిటీ!'-కోపంతో మొగినట్టు మ్రోగింది.

కాని అతనిలో చలనంలేదు.

'దేశంలో ధనికులు ప్రబలేకొద్దీ. దేశం 'రిచ్చి కంట్రీ' గా తయారౌతుంది- కాని, దరిద్రాన్ని పోషించే యీ వెధవమూకవల్ల దేశం పేరే చెడుతుంది-వీళ్ళవంతా ఆ బంగాళాఖాతంలో త్రోచి పూర్చేసినా పీడ వదుల్తుంది'

అతని కళ్లు చింతనిప్పల్లాగా వెలిగాయి- కోపం పట్టలేక స్నేహితుని రెండు చెంపలు వాయించేశాడు—

అయినా అతనిలో ఎందుకంత ఉద్రిక్తం? ఆ ముసలి బిచ్చగాడు తనకేమౌతాడు? వాటి మూలంగా— తాను అంత కోప్పడి- స్నేహితుణ్ణి కొట్టడమేమిటి ... తన స్నేహితుణ్ణి కొట్టానే అని కొట్టిన తర్వాతకూడా పశ్చాత్తాపపడలేదు. పశ్చాత్తాపపడవలసిన తప్పు తాను చేయలేదు కాబట్టి. ఆ నిమిషంలో తాను, తన స్నేహితుణ్ణి కొట్టటము తప్పే అయివుంటే — తాను చింతించకపోయినా, అతని హృదయమైనా తప్పిదాన్ని వెల్లడించివుండేది.

చరచరా దిగి యింటికి వచ్చేశాడు. అప్పటికే చీకటి పడింది. ఆకాశంలో అవతరించిన నల్లని మబ్బులవల్ల-మరింత చీకటిగావుంది. భర్త యీరోజు ఒకవిధంగా వుండటంచూచి, కమల రోజూ తనకు తెచ్చే పువ్వుల విషయంకూడా అడగలేదు-భర్తధోరణి తనకేమీ అర్థం కాలేదు.

వర్షం ప్రారంభమైంది. ఎక్కువయ్యే సూచనలు కనిపిస్తున్నాయి- అతనికి మనస్సంతా కలవరంగావుంది-కిటికీదగ్గర కూర్చొని గాఢాంధకారంలోకి చూస్తున్నాడు-వానజల్లు కిటికీలో నుంచి ముఖానికి కొట్టూవుంది — చలి పుట్టిస్తూవుంది.

'యిదేమిటి వానజల్లు కొట్టూవుంటే ఇక్కడ కూర్చున్నారు' — అంటూ కిటికీ తలుపులు బిగించింది కమల.

'స్నానానికి లేవండి'- అంది 'యీరోజు పళ్లేదు-' ఎక్కడో వుండి చెప్తున్నాడు.

'సరే, భోజనానికి లేవండి.'

"ఆకలి కాలేదు"

"కొద్దిగా తినండి!"

"వద్దు - నువ్వు తినొచ్చి పండుకో"

కమల వెళ్లిపోయింది. అతను పడకమీద పండుకొన్నాడు. మనస్సు స్థిమితపడటంలేదు.

"పాపం ఆ ముసలితను - అన్నం తిన్నాడో లేదో!... యీ వర్షంలో - యింతచలిలో, ఆ చెట్టుక్రింద ఎలా పండుకుంటాడు - కప్పుకోను గుడ్డకూడా లేదు... యీ వెధవ వర్షం యిందుకు రావాలి... యీ వర్షము యిలాగే రాత్రంతా కురిస్తే - రాత్రంతా యీ వర్షంలో ఆ ముసలాడు తడిస్తే - యింక బ్రతుకుతాడా!......వర్షం జాస్తవుతూవుంది. గాలి వానోరు మొక్కలను కూలుస్తున్నది - అతనిమనస్సు అశాంతి అతన్ని నమిలివేస్తూవుంది....

కమల పనులన్నీ ముగించుకొని తలుపుగడియ వేసింది. అతను దుప్పటి కప్పుకోకుండా వుండటం చూచి - పక్కమీదవున్న దట్టమైన దుప్పట్ని అతనిమీద పూర్తిగా కప్పింది. చలి వెచ్చదనం అన్నట్టుండి తనను గాఢాలింగనము చేసినట్టనిపించింది చలికి దుప్పటి ఎంత దివ్యౌషధమో అప్పుడు తెలిసొచ్చిందతనికి—

పాపం! ఆ ముసలతను ఆ చెట్టుక్రింద యీ చలికి యెంత అవస్తపడుతున్నాడో! ... యీ దుప్పటి అతనికిస్తే! అతను కప్పుకుంటే ఉన్నట్టుండి ఒక విద్యుత్ప్రవాహం అతనిలో వురుకు తీసింది - చిరాకున లేచి దుప్పటితీసి బట్టకొని బైటకు పరుగెత్తబోయ్యాడు.

'ఎక్కడికండి యింత లావు వర్షములో?'

'అక్కడికి! ఆ చెట్టుదగ్గరికి'

'ఏచెట్టు దగ్గరికి'

'ఆ ముసలి బిచ్చగాడుండే చెట్టుదగ్గరికి'

కమలకేమీ అర్థంకాలేదు. 'నిద్రలో కలవరిస్తున్నారా...వచ్చి పండుకోండి' అంటూ తీసుకరాబోయింది.

'కలవరింత కాదు కమలా తర్వాత చెప్తాను' అంటూ పరుగెత్తాడు ఆ వర్షంలో.

'యీ దుప్పటి కప్పితే చలిబాధ వుండదతనికి - ఎంతో హాయిగా వెచ్చదనం అనుభవిస్తాడు' అనుకుంటు సంతోషంగా వచ్చాడు.

ఉరుములు ఉరుముతున్నాయి మెరుపులు మెరుస్తున్నాయి. మేఘాలు మంటికి దిగొచ్చి కుండలతో నీరు దొర్లిస్తున్నాయి.

ఆ చెట్టుదగ్గరకు బిచ్చగానికోసం అరిచాడు... కాని మేఘాల ఉరుములు అతని అరుపుల్ని నొక్కేశాయి. అతను ఎంత ఆశగా వచ్చాడో అంత నిరాశ కలిగిందతనికి. యీ వర్షానికి ఎవరిపంచనైనా తలదాచుకోను పోయేడేమోననుకున్నాడు. రెండడుగులు ముందుకు వేశాడు కాల్లిపోయ్యేందుకు - ఎవరిదో మనిషి శరీరం నేలమీద కాళ్లకు తగిలింది. చిరాకున వంగి అతని ముఖంలోకి చూచాడు. ఆ మెరుపులకాంతిలో... ఆముసలాడే ఆబిచ్చగాడే అతని శరీరమంతా తడిసిచూచాడు ఆతృతగా. ఎక్కడా వేడి తక్కువలేదు. తాను ధర్మముచేసిన వేడ అతని కొంకిరితేళ్లలో యిరుక్కొనేవుంది. ఆ వేడకైనా తిని చావలేక అన్నదిగులు అతన్ని మరింత కృంగదీసింది...... తనకళ్లనుంచి తనకు తెలియకుండానే కారేనీరు అవర్షధారల్లో కలిసిపోయ్యాయి కనపడకుండా. తాను తెచ్చిన దుప్పట్ని పూర్తిగా ఆశవంమీద కప్పాడు. ఆ బిచ్చగాడు బ్రతికున్నంతకాలం అలాంటి దుప్పటి వెచ్చదనాన్ని పొందలేదు. శవమైనా ఆనోము నోచుకున్నందుకు సంతోషించాడతను. లేచి మెల్లిగా వెళ్లిపోబోయ్యాడు. కాని కాలు కదపటానికి బుద్ధిరాక స్థబ్దుడై అలాగే నిలచిపోయ్యాడు శవందగ్గర. విశ్వమంతటా ప్రళయతాండవం జరుగుతూనేవుంది. ఆ మెరుపుల తళుక్కు కాంతుల్లో నువ్వుపు గవ్వ మిద్దెలు ఆకాశాన్ని, స్థబ్దుడై నిల్చున్న అతన్ని చూస్తూవున్నాయి.

జమీన్‌దారి రద్దు చట్టం
శిస్తు తగ్గుదల చట్టంతో కలిపి
హైకోర్టు అడ్వకేట్ : శ్రీ ఆర్. వెంకట సుబ్బారావుగారి వ్యాఖ్యానంతోటి
వెల: రు 1—0—0. పోస్టేజీలు
జమీన్ రైతు — నెల్లూరు.

రెడ్డి అండ్ కో
(రిజిష్టర్డు)
H. O. గోపాలపురం [తూర్పు గోదావరిజిల్లా]
కుష్టు — బొల్లి
మొదలగు రోగాది చికిత్సానిపుణులు
కేటలాగు పుచితము.
— విజ్ఞప్తి —
మహాశయులారా!
నెల్లూరు మరియు చుట్టుప్రక్కల జిల్లాలవారి సౌకర్యార్థం మా బ్రాంచి ఆఫీసు నెల్లూరుటవునులో పెట్టియున్నాము. మా కంపెని ఔషధములు కేటలాగులో నిర్ణయించియుండు ధరలకే మా నెల్లూరు బ్రాంచిలోగూడా తరుపు సరఫరా లతో మా ఔషధములే విక్రయించబడును. ప్రజలు తెచ్చుకొని పొందిన తరువాత అనుభవపూర్వకంగా నెల్లూరు బ్రాంచీ కేంద్రముగా నియమించి యున్నాము. కావున మా ఔషధములు కావలసినవారు నెల్లూరు బ్రాంచిలో పుచ్చుకొనవలసిన కోరుచున్నాము. తప్పక పొందవలసినది.



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యమునిచ్చును
అందాన్ని — ఆనందాన్ని
రెంటినీ యివ్వగలదు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగలవర్తకులు
చిన్నబజారు — నెల్లూరు.

పర్యాలోకనం

[5 వ పేజీకొరకు]

నుండి జరుగుతున్నది. క్రిప్సు పథకం గడచిపోయింది. కాబట్టి ఆపద్బాంధవుడైన రాజాజీ అవసరంలేదని కొందరు భావించడం కూడా జరిగింది. ఈ అభిప్రాయాలు వారు నోటితో అంటూ కూడా రావడం, అది రాజాజీ చెవిదాకా పోవడం, అది పార్టీ విప్ ద్వారా ధృవపడడం, వెంటనే రాజాజీ హైకమాండుకు వ్రాస్తూ, పార్టీ సమావేశాన్ని పిలవడం జరిగింది. కాని నాడాయన తిరిగి ప్రభుత్వంలో చేరనో, ప్రభుత్వానికి తగిన కాలవ్యవధి దొరకకనో ఏమో, ఒకటిరెండు మాసాలు గౌరవంగా నాయకత్వం మార్పు అవసరంలేదని, రాజాజీ పోవ సాగవచ్చునని ప్రకటించాడు. ఇంతలో మార్పు అవసరంలేదని హైకమాండు కూడా వ్రాసింది. దీనితో రాజాజీ పార్టీసమావేశ ప్రయత్నం విరమించుకున్నారు. ఇక యీ మూడు సంవత్సరాలు మద్రాసు రాజాజీ ప్రభుత్వంక్రిందనే వుండగలదు.

వ్యక్తిగతంగా ఎన్ని విభేదాలున్నా, సమయానికి నాయకులందరూ ఒకటై తమ ఐక్యతను లోకానికి చాటుకుంటూ, రాష్ట్రంలో రాజకీయాల్లోలా శేతం(?)గా చక్కదిద్దుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితి ఆంధ్రరాష్ట్రానికి ఏనాడు వస్తుందో!

*

పార్లమెంటులో ఆచార్య కృపలాని

శ్యాంప్రసాద్ మరణానంతరం, పార్లమెంటులో ఆయనలేని లోపాన్ని పూర్తిగా గాకపోయినా, కొంతవరకైనా ఆచార్య కృపలానీ తీర్చగలరు. ప్రభుత్వాన్ని విమర్శించడంలో ఆయన ప్రతిపక్ష వ్యతిరేక పార్టీల పాత్రాన్ని పొందగలరు. నిర్మొగమాటంగా, నిశితంగా, కఠినంగా విమర్శ సాగిస్తారు. కాని అప్పుడప్పుడు బండి దారితప్పుతుంది. శ్యామప్రసాద్, మెహతాబ్ ఒకానొక సమయంలో తగినలాంటి వ్యక్తిగత విమర్శలకు కృపలానీ కూడా అవకాశం కల్పిస్తాడు. ఎట్లయితేనేమి ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టి, పార్లమెంటును సజీవంగా, వుద్రేకంగా వుంచగలరు.

పార్లమెంటులో ప్రవేశించిన మొదటి సమావేశంలోనే నిరుద్యోగ సమస్యపై కఠినమైన విమర్శ సాగించాడు. గాంధీజీ శిష్యుడుగా స్వదేశీ పారిశ్రామికీకరణాన్ని విస్మరించిన ప్రధాని నెహ్రూను చీల్చిచెండాడు. కేవలం ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు గావించే వుద్దేశ్యంతోగాక, నిర్మాణాత్మకంగా విమర్శలు గావిస్తే కృపలానీ పార్లమెంటు సభ్యత్వం దేశానికి వుపకరిస్తుంది.

సారాయిసీసా కేసు

(5 వ పేజీకొరకు)

కేసు సాక్ష్యంలో పరస్పర విభేదాలున్నాయని వారిగదర్ కూడ ఆరోపణ చేయబడివుండగాదని ఘనిష ప్పెక్టరు చెప్పడంలో బొంబాయివార్ని సరిగా సమాధానం చెప్పలేదని చెప్పడాన్నిబట్టి వారిగదర్ అబద్ధం చెప్పడానికి అవకాశం వున్నదని, ఆ లోకబంధుడు సత్యాన్ని ఆడిపం గాదిరాలా కాలేయ్యాపేర రిజిస్టరు చేసికొని వున్నందున యీ పల్లేల్లాలు కాలియ్యాదయి యుండిలా యుండవచ్చునని – యిప్పుడు కోర్టులోవున్న పగిలిపోయిన సారాయిసీసా భాగ్యం యేవిధంగా వుండేదని చెప్పడానికి నిలుపేయకుండా వున్నదనిన్ని 4 వ సాక్షి, కావలి సబ్‌మేజిస్ట్రేటుకోర్టు గుమాస్తా మద్దయి రాఘవయ్య పల్లేల్లాలు సబ్‌జైలులో అతనికి యిచ్చినట్టు చెప్తున్నాడు కాబట్టిన్ని అందువల్ల కోర్టురికార్డులోవుండే పల్లేల్లాలు మద్దయిది అయివుండదనిన్ని, మద్దయి చెప్పడంలో ఆ పల్లేల్లాలు, సారాసీసా తనదికాదని చెప్తున్నాడు కాబట్టిన్ని యీ అనుమానాలతో యీ కేసును నమ్మలేక కొట్టివేస్తున్నానని తీర్పులో ఉదహరించాడు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షాన అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరున్నూ, ముద్దాయి పక్షాన సంగం జానకిరామయ్యగారున్నూ వాదించినారు.

* * *

స్త్రీని బలాత్కరించిన కేసు

నెల్లూరు కామాటివీధి కాపురస్తుడు దుర్భాష వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి 20-4-53 తేది సాయంత్రం 7 గంటలప్రాంతం తిప్పరాజువారివీధి ప్రక్కన వసంతస్టూడియోలో ఫోటో తీయించుకొని సైకిల్ రిక్షాలో పోతుండిన నవాబుపేట వాస్తవ్యురాలు యస్. పరోజ నమ్మను వెంటాడి ఆరిక్షాలోనే తానుకూడా ఎక్కి ఆమెను అరవకుండా నోరుమూసి బిగ నొక్కుతుండగా రిక్షావాడిని ధర్మపెట్టి కేకలు వేయటం చేత తర్మాలాడ్జి వరకు పోనిచ్చి అక్కడనుండి పోలీసుస్టేషను ప్రక్క కొత్తున పడమటి ప్రక్కకు త్రిప్పించినట్లున్నూ, అప్పటికీ ఆమె రొమ్ము వదలించుకొని అరవగా రైల్వేసిపాయి పి. వి. రమణయ్య వారిని పట్టుకొని ఆమెను చెరపకుండా రక్షించినట్లున్నూ నవాబుపేట పోలీసుచే నెల్లూరు సబ్‌మేజిస్ట్రేటుకోర్టులో కేసు పెట్టబడింది. నెల్లూరు సబ్‌మేజిస్ట్రేటు శ్రీ వి. పున్నారావుగారు తే 17 దిన తీర్పు చెప్తూ ముద్దాయికి 354 సెక్షను క్రింద 3 మాసాలు కఠిన శిక్షయున్నూ, 341 సెక్షను క్రింద 2 వారాలు సాధారణ శిక్షయున్నూ విధించిరి.

ఈ కేసు నెల్లూరు డిస్ట్రిక్టు సెషన్సు కోర్టులో అపీలుచేయబడింది.

వరదబాధితులకు ఆంధ్రి మహిళలు సహాయపడాలె

మహిళాసభ కార్యదర్శిని మిస్ లక్ష్మిరెడ్డిగారి ప్రకటన

ఆంధ్రి మహిళాసంఘ ఆంధ్రశాఖ కార్యదర్శిని మిస్ వి. వి. లక్ష్మిరెడ్డిగారు ఒక ప్రకటనలో, గోదావరి వరదభీభత్సంలో సర్వస్వం కోల్పోయి దీనావస్థలోవున్న సోదరీమణులకు ఆంధ్రదేశంలోని ప్రతి మహిళా యథాశక్తి సహాయపడాలని, జిల్లా మహిళాసంఘ అధ్యక్షులు, కార్యదర్శినులు శ్రద్ధవహించి మహిళాలోకంలో ప్రబోధం గావించి, ఆపదలోవున్న గోదావరి సోదరీమణులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జమీన్ రైతు చందా


సంవత్సరచందా	రు 6–8–0
అర్ధసంవత్సరచందా	3–4–0
విడిప్రతి	0–2–0

జెమినీవారి

అవ్వైయ్యార్

శ్రీమతి కె.బి.సుందరాంబాళ్ నటించినది





సెప్టెంబర్ 11 తేదీ మొదలు

ఆంధ్ర దేశంలో ప్రదర్శింపబడుతుంది...

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St., Nellore.